
బుధవారం 19, ఫిబ్రవరి 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



తారకరత్నకు
సీఎం చంద్రబాబు నివాళి
4

'ఏం బాషా.. బావున్నావా?'
అభిమాని కోసం
ఆగిన చంద్రబాబు
4


# గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా

## అద్భుత ఫలితాలతో రాష్ట్రానికి ఆదాయం



- 30శాతం గ్రోత్ రేటు సాధ్యమే..
- ప్రకృతి సేద్యంతో ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్
- సీడ్, ఫీడ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి...
- యాంటీ బయోటిక్స్‌ను పూర్తిగా నియంత్రించాలి
- 10లక్షల ఎకరాల్లో ఆక్వాసాగు మన లక్ష్యం
- అందుకు.. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం
- కాలుష్యరహిత ఆక్వాపై ఉత్పత్తిదారులు దృష్టిపెట్టాలి
- ఆక్వా టెక్ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం చంద్రబాబు పిలుపు

2లో..



## మూస పద్ధతులకు స్వస్తి

- సృజనాత్మకతతో కూడిన విద్య ప్రభుత్వ లక్ష్యం
- కేజీ టు పీజీ విద్యా కరిక్యులంలో సమూల మార్పులు
- దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యారంగాన్ని తీర్చిదిద్దుతాం
- విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- విద్యానైపుణ్యాల పెంపుదలకు సింఘానియా ట్రస్ట్‌తో ఒప్పందం



- మంత్రి లోకేష్ సమక్షంలో సింఘానియా గ్రూప్ ఎంఓయు

3

వివాదాలకు తావులేకుండా..

## టీచర్ల సీనియారిటీ జాబితా



- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశాలు
- జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై త్వరలోనే ప్రజాప్రతినిధులతో వర్క్‌షాప్
- జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం
- జీవో నెం.42తో ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర
- పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష

4

## అలవోకగా అబద్ధాలు.. జగన్‌రెడ్డికే చెల్లు

- ఏం చెప్పినా జనం నమ్ముతారనే భ్రమల్లోనే ఉన్నారు
- కక్ష సాధింపు, కుట్రలు మీ బ్రాండ్
- ప్రజాస్వామ్యంపై మీరు మాట్లాడటం హాస్యాస్పదం
- మంత్రి లోకేష్ మండిపాటు

3

## ప్రతిపక్షం పోటీలో లేదని నిర్లక్ష్యం వద్దు



- భారీ విజయం సాధించేలా ఎమ్మెల్యేలు చొరవచూపాలి
- పోలింగ్‌లోగా ప్రతి ఓటరును నేరుగా కలవాలి
- పార్టీ నేతలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

4

### దళిత వ్యతిరేకి వంశీకి జైలుకెళ్లి పరామర్శలా?

5

- జగన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఫైర్
- 10 సూటి ప్రశ్నలతో జగన్‌కు పల్లా బహిరంగ లేఖ

### దళితద్రోహులకు జగన్‌రెడ్డి వత్తాసు

- జైల్లో వంశీతో ములాఖత్‌పై మంత్రి అనగాని

6

### నదుల అనుసంధానంతో కరువు రహిత ఏపీ లక్ష్యం

- సీఎం చంద్రబాబు సమర్ధ నాయకత్వంలో శ్రీకారం
- అఖిల భారత ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు

6

## ముస్లింల మోముపై మళ్లీ చిర్నవ్వు!

మైనార్టీల అభ్యున్నతికి కూటమి కంకణం
ఇమామ్, మౌజమ్‌లకు సర్కారు శుభవార్త
ఆర్నెల్ల గౌరవ వేతనంగా రూ.45 కోట్లు విడుదల
బడ్జెట్‌లో ముస్లింలకు రూ.4,376 కోట్లు కేటాయింపు
ఐదేళ్లపాటు ముస్లింలను దగాచేసిన జగన్‌రెడ్డి
వైసీపీ హయాంలో ఆవిరైన ముస్లిం సంక్షేమం..

8

### జగన్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం

8

### అరాచక శక్తులకు జగన్ వత్తాసు సిగ్గుచేటు

గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

7

### సీసీ ఫుటేజ్ ఇదిగో..జగన్‌రెడ్డీ సమాధానం చెప్పు?

- దళిత యువకుడిని కిడ్నాప్ చేసి వంశీ బెదిరింపులు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

7

### పోలీసులకు జగన్ బెదిరింపులు తగునా?

- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు

9


### జగన్‌వి పచ్చి అబద్ధాలు

- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి

5

చైతన్యరథం

# గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా



- అద్భుత ఫలితాలతో రాష్ట్రానికి ఆదాయం
- 30శాతం గ్రోత్ రేటు సాధ్యమే..
- ప్రకృతి సేద్యంతో ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్
- సీడ్, ఫీడ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి...
- యాంటీ బయోటిక్స్‌ను పూర్తిగా నియంత్రించాలి
- 10లక్షల ఎకరాల్లో ఆక్వాసాగు మన లక్ష్యం
- అందుకు.. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం
- కాలుష్యరహిత ఆక్వాపై ఉత్పత్తిదారులు దృష్టిపెట్టాలి
- ఆక్వా టెక్ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం చంద్రబాబు పిలుపు



అమరావతి (చైతన్య రథం): టెక్నాలజీ వాడకంతో అక్వా రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. ఆక్వాలో, ప్రకృతిసేద్యంతో ప్రపంచవ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయని.... ఆక్వాలోనూ ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు చేయాలని సీఎం సూచించారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని... 2029-30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్యరహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని.. వాటిని రైతులు, ఉత్పత్తిదారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని.... అలాకాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఆక్వాకు ప్రాధాన్యమనేది తమ అభిమతమన్న సీఎం... నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని... పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. మూడు రోజులపాటు విజయవాడలోని హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్‌క్లేవ్ చివరిరోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జీఎఫ్ఎస్‌టీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారంవంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లుతోపాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పర్చేలా.. టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజులపాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆక్వాసాగుకు రాష్ట్రం అనుకూలం

'ఆక్వారంగంపై నాకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉంది. మన రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014-19 మధ్యకాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జీవీఏ (స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాంవంటి దేశాల్లో మనకంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా... వాల్యుయేషన్‌లో వాళ్లు ముందున్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు' అని సీఎం వివరించారు.

## ప్రభుత్వంనుంచి అన్నిరకాల ప్రోత్సాహం

'1995లో నాడు ఐటీ అన్నాను.. నేడు ఏఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలి. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఏఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటాయి. వీటి సమాచారాన్ని ఏఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు. తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఏఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు... ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పోత్సాహం అందిస్తుంది" అని సీఎం అన్నారు.

## సాగులో మార్పుతోనే అధిక ఆదాయం

"ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఆక్వా, హార్టీకల్చర్, పామాయిల్, కోకో పంటల సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయి. దీన్ని రైతాంగం అర్థం చేసుకుని సాగులో మార్పులు చేయాలి. అలాగే డైరీమీద కూడా ఎక్కువమంది ఆధారపడుతున్నారు. సామాన్య ప్రజల ఎకనమిక్ యాక్టివిటీకి పశుసంపద ఉపయోగపడుతుంది. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. ఏ ఆహారం ఎక్కడ ఉత్పత్తి అయ్యింది... దాని వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. తద్వారా ఆయా పంటలకు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి దానికి అనుగుణంగా ఇప్పటినుంచే పనిచేస్తే ఫలితాలు వస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.









# మూస పద్ధతులకు స్వస్తి

- సృజనాత్మకతతో కూడిన విద్య ప్రభుత్వ లక్ష్యం
- కేజీ టు పీజీ విద్యా కరిక్యులంలో సమూల మార్పులు
- దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యారంగాన్ని తీర్చిదిద్దుతాం
- విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- విద్యానైపుణ్యాల పెంపుదలకు సింఘానియా ట్రస్ట్‌తో ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో సింఘానియా గ్రూప్ ఎంఓయు



అమరావతి (చైతన్యరథం): ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చి దిద్దటమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఈ మేరకు జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాల అభివృద్ధి చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో మంగళవారం సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా తొలుత ట్రస్ట్ ఆధ్వర్యాన తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, బోధనలో నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు. ఐదేళ్ల వ్యవధిలో అమలుచేసే ఈ కార్యక్రమం ద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది. ఆ తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరిస్తారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఏపీలో విద్యారంగాన్ని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు అమలుచేస్తున్న మూస పద్ధతులకు స్వస్తిచెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నామని చెప్పారు. కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

## విద్యలో నాణ్యత పెంపు లక్ష్యం

సింఘానియా గ్రూప్ చైర్మన్ గౌతమ్ హరి సింఘానియా మాట్లాడుతూ...విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. పిల్లలకు మరింత ప్రభావవంతమైన, ఆకర్షణీయమైన అభ్యసన విధానాల్లో బోధన చేసేందుకు వీలుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను సమగ్రపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్యలో నాణ్యతను పెంచడం ఈ సహకారం లక్ష్యం. ఉపాధ్యాయులను ఆధునిక సాంకేతికతతో సన్నద్ధం చేయడంతోపాటు డిజిటల్ సాధనాలను ఉపయోగించేలా శిక్షణ ఇస్తాం. ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలకు అవసరమైన అవసరమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు తయారవుతారన్నారు.

## ప్రపంచంలోని ఉత్తమ విధానాలు తెస్తాం

సింఘానియా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరక్టర్ రేవతి శ్రీనివాసన్ మాట్లాడుతూ...విద్య ప్రగతికి పునాది అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా స్థానిక తరగతి గదులకు ప్రపంచంలోని ఉత్తమ పద్ధతులను పరిచయం చేయడమే మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉపాధ్యాయుల శిక్షణ, సాంకేతికతతో కూడిన అభ్యాసం, ఆంగ్ల ప్రావీణ్యంపై దృష్టి సారించాం. విద్యార్థులను విద్యాపరంగా సుసంపన్నం చేయడమే కాకుండా భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యవంతమైన విద్యను పొందేలా చేస్తాం. ఈ భాగస్వామ్యం అకడమిక్ ఎక్సలెన్స్, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి దోహద పడుతుంది. రాబోయే 5 సంవత్సరాలలో సింఘానియా గ్రూప్ విజయవాడ, కాకినాడ, విశాఖపట్నంలలో ఉపాధ్యాయ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక అనుసంధానం వంటిపై శిక్షణ ఇచ్చి విద్యాస్థాయిని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రేమాండ్స్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కె.నరసింహమూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ జతిన్ ఖన్నా, సింఘానియా ట్రస్ట్ ప్రిన్సిపాల్ రేవతి శ్రీనివాసన్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ రోహిత్ ఖన్నా, చీఫ్ గార్మెంటింగ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ భారతి, రేమాండ్స్ ఇంజనీరింగ్ బిజినెస్ సీఈఓ గౌతమ్ మైనీ, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నవీన్ శర్మ, చైర్మన్ సెక్రటరీ అతుల్ ఖేల్కర్ పాల్గొన్నారు.



# అలవోకగా అబద్ధాలు.. జగన్‌రెడ్డికే చెల్లు


- ఏం చెప్పినా జనం నమ్ముతారనే భ్రమల్లోంచి బయటకు రండి
- కక్ష సాధింపు, కుట్రలు మీ బ్రాండ్
- ప్రజాస్వామ్యంపై మీరు మాట్లాడటం హాస్యాస్పదం
- మంత్రి లోకేష్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): పచ్చి అబద్ధాలు అలవోకగా వల్లె వేయటంలో జగన్ రెడ్డి మాస్టర్స్ దాటి పీహెచ్‌డీ కూడా చేసినట్లుగా కనపడుతోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు.

వేలాది ప్రజల సాక్షిగా బహిరంగంగా, కోట్లాది ప్రజలు టీవీల్లో చూస్తుండగా జరిగిన దారుణాలను కూడా.. ఏమీ జరగలేదన్నట్లుగా చెప్పటం జగన్‌రెడ్డికే చెల్లిందని మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం మీకేమైనా ఉందా జగన్ రెడ్డీ.. పచ్చి అబద్ధాలను నిజాలని భ్రమింపజేసేలా కాన్ఫిడెంట్‌గా చెప్పడంలో మీరు పీహెచ్డీ చేసినట్టు ఉన్నారు. మీరు ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారు అనే భ్రమలోంచి ఇకనైనా బయటకు రండి. 100 మందికి పైగా వైసీపీ రౌడీలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేయడం కోట్లాది ప్రజలు టీవీల్లో కళ్లారా చూసారు. కక్ష సాధింపు, కుట్రలు, కుతంత్రాలు మీ బ్రాండ్ జగన్ రెడ్డి. అధికారం ఉన్నప్పుడు యథేచ్ఛగా చట్టాలను తుంగలో తొక్కి... ఇప్పుడు ప్రజాస్వామ్యం, పద్ధతులు అంటూ మీరు లెక్చర్ ఇవ్వడం వింతగా ఉందని మంత్రి లోకేష్ మండిపడ్డారు.

# మీరు దూరమైనా మీ జ్ఞాపకాలు పదిలం

**- తారకరత్నకు మంత్రి లోకేష్ నివాళులు**




అమరావతి (చైతన్యరథం): నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మీరు మా నుంచి దూరం అయినా మీ జ్ఞాపకాలు మా మనసుల్లో పదిలంగానే ఉన్నాయి. మీరు మా మీద చూపించిన ప్రేమ, అనురాగాలు శాశ్వతంగా నిలిచి ఉంటాయి. భౌతికంగా మా మధ్య లేకపోయినా మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మా బావ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నానని మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

చైతన్యరథం

## తారకరత్నకు సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్యరథం): నందమూరి తారకరత్న వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. 'మా కుటుంబ సభ్యుడు, అత్యంత ఆత్మీయుడు నందమూరి తారక రత్న వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తు



న్నాను. అతని ఆప్యాయత, మంచి తనం మేము ఎప్పటికీ మరిచిపోలేము' అంటూ ఎక్స్ వేదికగా చంద్రబాబు పోస్టు పెట్టారు. 'మీరు మానుంచి దూరమైనా మీ జ్ఞాపకాలు మా మనసుల్లో పదిలంగానే ఉన్నాయి. మీరు మామీద చూపించిన ప్రేమ, అనురాగాలు శాశ్వతంగా నిలిచి ఉంటాయి' అంటూ ఐటీ మంత్రి నారా లోకేష్ నివాళి అర్పించారు. 'భౌతికంగా మామధ్య లేకపోయినా మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అంటూ బావ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా లోకేష్ ఘన నివాళి ప్రకటించారు.

## 'ఏం బాషా.. బావున్నావా?'

### అభిమానికోసం ఆగిన చంద్రబాబు

తిరుపతి (చైతన్య రథం): తిరుపతిలో ఐటీసీఎక్స్–2025 సదస్సులో పాల్గొని తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు.. దారిలో కార్యకర్తను పలకరించిన విధానం.. పార్టీ శ్రేణులపై చంద్రబాబుకువున్న ప్రేమకు గీటురాయిగా నిలిచింది. సదస్సు ముగించుకుని తిరుగు ప్రయాణంలో మంగళం దారిలో తెల్లని జుట్టుతో నిల్చున్న వ్యక్తిని చూసి, ఒక్కసారిగా వాహన శ్రేణిని ఆపమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. కారు అద్దం కిందకు దించి ఆ వ్యక్తిని దగ్గరకు పిలిచి 'ఏం బాషా.. బాగున్నావా, ఆరోగ్యం బాగుందా?' అని కుశల ప్రశ్నలు వేశారు. ఈ పరిణామంతో మంగళం సమీపంలోని శేషాచలనగర్‌కు చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త ఎస్ఏ అజీజ్ బాషా చలించిపోయారు. '40 ఏళ్లుగా చంద్రబాబుకు నేను తెలుసు. ఆయన్ను చూసేందుకు వచ్చినా, భద్రతా కారణాలతో రోడ్డు పక్కన నిలబడిపోయా. అయినా నన్ను గుర్తుపట్టి పలకరించారు. ఈ జన్మకిది చాలు' అంటూ బాషా ఉద్వేగానికి లోనయ్యారు.

## నేడు తిరుపతికి మంత్రి లోకేష్

### - పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9.00 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయ లుదేరి తిరుపతి వెళ్తారు. 9.30నుండి మధ్యాహ్నం



12.30 గంటల వరకూ తిరుపతి టీడీపీ కార్యాలయంలో ఉత్తమ బూత్, యూనిట్, క్లస్టర్, మండల స్థాయి నాయకులు, ఉత్తమ కార్యకర్తలతో ప్రత్యేకం గా సమావేశం అవుతారు. మధ్యా హ్నం 2.15 నుండి 2.45 గంటల వరకూ ఎస్వీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3.00 నుండి 3.45 గంటల వరకూ ఎస్వీ పద్మావతి మహిళా యూనివర్సిటీ విద్యార్థుల తో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4.20 నుండి 6.00 గంటల వరకూ ఆశా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో పాల్గొంటారు.

## వివాదాలకు తావులేకుండా..

# టీచర్ల సీనియారిటీ జాబితా

- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశాలు
- జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులతో వర్క్‌షాప్
- జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం
- జీవో నెం.42తో ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్‌రెడ్డి కుట్ర
- పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి (చైతన్యరథం): ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాలను రూపొందించాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంగళవారం మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులకు వర్క్‌షాప్ నిర్వహించి వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో చేపట్టనున్న డీఎస్సీ నిర్వహణ సన్నద్ధతపైనా సమావేశంలో కూలంకుషంగా చర్చించారు.

### త్వరలోనే సానుకూల నిర్ణయం

జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాలు పెంచాలనే డిమాండ్‌పై సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో నూతన సిలబస్‌ను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రికి అధికారులు వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జూనియర్ లెక్చరర్ల బదిలీలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. అదే విధంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కలిసి మంత్రి నారా లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్నారు.

### జీవో 42తో 80 కాలేజీలు మూత

జీవో 42 వల్ల జరిగిన విధ్వంసంపై సమావేశంలో చర్చించారు. జగన్ రెడ్డి అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 42 ద్వారా 80 ఎయిడెడ్ కాలేజీలు మూతపడ్డాయి. జీవో జారీకి ముందు 137 కాలేజీలు ఉండగా.. అనంతరం 57కి తగ్గాయి. దీనివల్ల విద్యార్థులకు తీవ్రంగా నష్టం జరిగింది. ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని జీవో 42 ద్వారా జరిగిన నష్టాన్ని భర్తీ చేసేలా పాలసీని రూపొందించాలని, అలాగే ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

### నైపుణ్య గణనకు నిపుణుల సలహాలు

నైపుణ్య గణన కార్యక్రమంపైనా సమావేశంలో చర్చించారు. నిపుణుల సలహాలతో నైపుణ్య గణన కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. స్కిల్ సెన్సెస్‌ను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసంధానించాలని సూచించారు. యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్థాయిలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, సీడ్ యాప్ పరిధిలో ఉన్న జిల్లా మేనేజర్ విధులను సమగ్రంగా పరిశీలించి ఏకీకృత వ్యవస్థ తీసుకురావాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ గణేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షం పోటీలో లేదని నిర్లక్ష్యం వద్దు

- భారీ విజయం సాధించేలా ఎమ్మెల్యేలు చొరవచూపాలి
- పోలింగ్‌లోగా ప్రతి ఓటరును నేరుగా కలవాలి
- పార్టీ నేతలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

అమరావతి (చైతన్యరథం): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్షం పోటీలో లేదు కదా అని నిర్లక్ష్యం వద్దు, పార్టీ నేతలంతా రాబోయే వారం రోజులు చురుగ్గా పనిచేయాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి ఉభయగోదావరి, గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నేతలతో మంత్రి లోకేష్ మంగళవారం ఉండవల్లి నివాసంలో సమీక్షించారు.

ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ లోగా ప్రతి ఓటరును పార్టీ నేతలు నేరుగా కలవాలి, అభ్యర్థులను గెలిపించేలా చొరవ చూపాలన్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎమ్మెల్యేలు కీలక భూమిక వహించాలన్నారు.

పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషిచేయాలని అన్నారు. కూటమి నేతలను కలుపుకొని వెళుతూ ప్రచారం సాగించాలన్నారు. టెలీకాలింగ్, ఐవిఆర్ఎస్ ద్వారా ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 67 నియోజకవర్గాల్లో క్లస్టర్ స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఈ ఎన్నికను సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... పార్టీ అభ్యర్థుల విజయం కోసం బుధవారం నుంచి ప్రత్యేక ప్రణాళిక



అమలుచేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ సుజయకృష్ణ రంగారావు, మంతెన సత్యనారాయణరాజు, దామచర్ల సత్య, పెళ్లకూరి శ్రీనివాసులు రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు అశోక్ బాబు, ఎఎస్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టీడీపీ నేతకు పార్టీ తరపున సాయం

**వర్ల రామయ్య చేతుల మీదుగా నగదు**



మంగళగిరి(చైతన్యరథం): అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామానికిచెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పర్చూరి మోహన్ నాయుడుకు మంగళవారం పార్టీ లక్ష ఆర్థికసాయం అందజేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో తాను ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నానని.. దయచేసి సాయంచేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. దాంతో స్పందించిన టీడీపీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు.

## దళితులకు జగన్ క్షమాపణ చెప్పాలి

**మాజీ మంత్రి కె.ఎస్.జవహర్**

అమరావతి(చైతన్యరథం): జగన్ దళితవ్యతిరేకి అని మరోసారి నిరూపించుకున్నారని మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ వ్యాఖ్యానించారు. అనంతబాబును సత్కరించి దళితుడైన సుబ్రమణ్యం హత్యను సమర్థించారు. ఆయన కుటుంబాన్ని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. గిరిజన మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపినా జగన్ నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించాడు. ఆయన రాజకీయ క్రీడకు దళితుడైన కోడికత్తి శ్రీనును బలిచేశారు.బాధితులను పరామర్శించడానికిరాని జగన్ నేరస్తులను మాత్రం పరామర్శిస్తూ అండగా నిలిచారు. కిడ్నాప్‌నకు గురైన దళితుడైన సత్యవర్ధన్‌ను పరామర్శించటానికి జగన్‌కు మనసులేదు.ఆయన బూర్జువా మనస్తత్వం దళితులకు శాపమైందని విమర్శించారు.జగన్‌పాలనలో వరప్రసాద్ శిరోముండనం ప్రజలు ఇంకా మరచి పోలేదు.డాక్టర్ సుధాకర్‌ని వేధించిచంపినా ఆయన కుటుంబాన్ని పరామర్శించలేదు. దళితులంటే చిన్న చూపు, కక్ష ఎందుకు? దళితులకు చేసిన అన్యాయాలకు జగన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# దళిత వ్యతిరేకి వంశీకి జైలుకెళ్లి పరామర్శలా?

- జగన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఫైర్
- దళితుల కన్నా నేరస్థుడు ఎక్కువయ్యాడా
- ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులో అరెస్టయిన ముద్దాయితో ములాఖత్‌లో మర్మమేమిటి
- మహిళా ద్రోహి వంశీని కలిసేందుకు సిగ్గులేదా
- 10 సూటి ప్రశ్నలతో జగన్‌కు పల్లా బహిరంగ లేఖ



అమరావతి (చైతన్యరథం): దళిత వ్యతిరేకి, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులో అరెస్టయి విజయవాడ జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌రెడ్డి పరామర్శించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగా జగన్‌పై ఏపీ టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ఏ గూటి పక్షులు ఆ గూటికి చేరినందుకు వంశీకి మద్దతు ఇస్తున్నారా అని జగన్ మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. జైలులో ఉన్న దళిత వ్యతిరేకి, మహిళా ద్రోహి వంశీని పరామర్శించేందుకు వచ్చారా అని జగన్‌ను నిలదీశారు. దోపిడిదారుడు వంశీతో ఎందుకు జైలులో ములాఖత్ అయ్యారో సమాధానం చెప్పాల ని జగన్‌ను పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆ క్రమంలో ఈ 10 ప్రశ్నలకు సమాధానం చెప్పా లంటూ జగన్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు.

1. దళిత ఉద్యోగి సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హింసించి, హత్య చేస్తానని బెదిరించి ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టాన్ని ధిక్కరించిన వంశీని ఏ మొహం పెట్టుకుని పరామర్శిస్తావ్ జగన్‌రెడ్డి.. నీకు దళితుల కన్నా నేరస్థుడు ఎక్కువైపోయాడా?
2. ప్రజాస్వామ్య దేవాలయం అసెంబ్లీలోనే దుశ్శాసనునిలాగా మహిళల వ్యక్తిత్వాన్ని కించ పరిచిన నేరస్థుడిని ఏరకంగా పరామర్శిస్తావ్ జగన్‌రెడ్డి? మహిళల వ్యక్తిత్వం కన్నా నేరస్థుడు వంశీ ఎక్కువైపోయాడా?
3. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిలువునా తగలబెట్టించి, గన్నవరం మహిళా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి, వారాల తరబడి హింసించిన వంశీని ఎలా పరామర్శిస్తావ్ జగన్‌రెడ్డి?
4. తల్లి, చెల్లిపై అసభ్యకరంగా పోస్టులు పెట్టించిన నీకు.. ఇతర మహిళలపైన గౌరవం ఉంటుందా?
5. సంకల్ప సిద్ధి చిట్‌ఫండ్స్ కుంభకోణంలో 16 వేల కుటుంబాలను రోడ్డున పడేసిన వంశీని ఎలా పరామర్శిస్తావ్ జగన్‌రెడ్డి?
6. పట్టిసీమ కాలువ గట్టు మట్టిని అక్రమంగా తరలించిన రైతుల ద్రోహిని ఎలా పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి?
7. గన్నవరం నియోజకవర్గం ప్రజలకు 11 వేల దొంగ ఇళ్ల పట్టాలు ఇచ్చి సొంత ఇంటి కలను దూరం చేసిన వంశీని ఏవిధంగా మద్దతు పలుకుతావ్ జగన్ రెడ్డి?
8. బాపులపాడు, గన్నవరం, మండవల్లి ప్రాంతాల్లో చెరువులను, కొండలను అక్రమంగా తవ్వించి అమ్ముకున్న గ్రావెల్ మాఫియా నాయకుడు వంశీకి ఎలా మద్దతు ఇస్తావ్ జగన్ రెడ్డి?
9. ఎయిర్ పోర్టు భూములను సైతం కబ్జా చేసిన వంశీని ఎందుకు కలుస్తున్నావో ఆత్మపరిశీలన చేసుకో జగన్ రెడ్డి.
10. విజయవాడ రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్‌లో కూడా కామన్ సైట్‌లు వదలకుండా కబ్జా చేసిన వంశీని ఎందుకు పరామర్శిస్తున్నావ్ జగన్‌రెడ్డి?

# తప్పు లేకుండా జైలుకు పంపారు..

- చదువుకునే పిల్లలను కూడా వదల్లేదు
- అరాచకాలకు జగన్‌రెడ్డి కారణం కాదా?
- డీజీపీ, లా అండ్ ఆర్డర్‌పై వ్యాఖ్యలు విడ్డూరం
- వంశీ అనుచరుల విధ్వంసం అందరూ చూశారు
- పట్టాభిపై జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు
- ప్రెస్‌మీట్ ఫుటేజ్ ఉంటే వాస్తవాలు బయటపెట్టాలి
- మేము దాడి చేశామని విష ప్రచారం చేస్తున్నారు
- ఆధారాలు చూపితే రాజకీయాల నుంచి తప్పుకుంటాం
- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి



మంగళగిరి(చైతన్యరథం): పన్నెండేళ్లుగా ప్రతిరోజూ వంద మందికి అన్నం పెట్టే సంస్థలో ఉన్న నన్ను ఏ తప్పు చేయకుండా జగన్ ప్రభుత్వం జైలుకు పంపించడం ఆవేదనకలిగించిందని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత ఏడాది ఫిబ్రవరి 20న దొంతు చిన్న ఇంటిపై వంశీ అనుచరులు దాడిచేశారు. ఆయనకు అండగా నిలబడి దాడిపై కేసు పెట్టేందుకు నేను గన్నవరం పార్టీ ఆఫీసుకు వెళ్లాను.కంప్లైంట్ రాసి ఇతర నాయకులతో కలిసి స్టేషన్‌కు వెళ్లాం. స్టేషన్‌కు వెళ్లాక మాత్రమే పట్టాభి స్టేషన్‌కు వచ్చారు. మేము కేసు ఫైల్ చేస్తుండగానే 150 మందికి పైగా వంశీ అనుచరులు పార్టీ కార్యాలయం మీద దాడి చేస్తున్నారని సమాచారం వచ్చింది. దాడి సమాచారం తెలియగానే మేమందరం పార్టీ ఆఫీస్‌కి బయలుదేరాం. రోడ్డు ఎక్కిన వెంటనే వంశీ అనుచరులు కర్రలు కత్తులతో మాపై దాడికి వచ్చారు. పట్టాభిని బాడీ గార్డులు వెంటనే కారులోకి ఎక్కించి ముం దుకు పోనిచ్చారు. మాపై వంశీ అనుచరులు రాళ్ల దాడి చేశారు. వంశీ అనుచరుల రాళ్ల దాడిలో లక్ష్మి అనే మహిళా కార్యకర్తకు తీవ్రగాయాలయ్యాయి. అక్కడి నుంచి మేము పార్టీ కార్యాలయానికి వెళ్లగా వంశీ అనుచరుల పార్టీ ఆఫీస్ పూర్తిగా ధ్వంసమైంది. కార్లు తగలబెట్టారు. మేమక్కడ ఉండగానే రెండవసారి మాపై రాళ్ల దాడి చేశారు.ఆ దాడిలో సీఐ కూడా గాయపడ్డారు. తనతో పాటు కార్యకర్తలను అరెస్ట్ చేశారని వివరించారు.

### ప్రెస్‌మీట్‌లో జగన్‌రెడ్డి అబద్ధాలు

ఈరోజు జగన్ ప్రెస్‌మీట్ చూస్తే చాలా ఆశ్చర్యమనిపించింది. పట్టాభి వందల మందితో ప్రెస్‌మీట్ పెట్టాడని పచ్చి అబద్ధాలు చెప్పారు. నిజంగా జగన్ చెప్పినట్లు పట్టాభి ప్రెస్‌మీట్ పెడితే ఫుటేజీ బయట పెట్టాలని ఛాలెంజ్ చేస్తున్నాం. మా పార్టీ నేతలు దాడి చేసినట్లు ఒక్క ఆధారం చూపించగలిగితే మేము రాజకీయాల నుంచి తప్పుకుంటాము. కల్లు గీత కార్మికుడి కొడుకునైన తాను నీతి నిజాయితీతో ఎన్టీఆర్ దయ వల్ల ఎంపీపీ, సర్పంచ్ అయ్యి ఈరోజు ఈ స్థాయి కొచ్చాను. పన్నెండేళ్లుగా ప్రతి రోజు వంద మందికి అన్నం పెట్టే సంస్థలో ఉన్న తనను ఏ తప్పు చేయకుండా జైలుకు పంపించడం ఆవేదన కలిగించింది. నాతో పాటు అభంశుభం తెలియని ఉన్నత కుటుంబాలకు చెందిన చదువుకునే పిల్లలను కూడా జైలుకి పంపారు. జైలులో వాళ్లు పడ్డ బాధ చెప్పనలవి కానిది. ఏనాడూ జైలుకెళతామని ఊహించని నన్ను ఒక దుర్మార్గుడు జైలుకి పంపాడు. రాష్ట్రంలో ఇంతటి అరాచకాలు జరగటానికి కారణం నువ్వు కాదా జగన్‌రెడ్డి? అని ప్రశ్నించారు. ప్రజావేదికలో మీటింగ్ పెట్టి ప్రజావేదికను కూల్చావు. మీ అరాచకాన్ని ఆదర్శంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మీద దాడి చేశారు. గన్నవరం, గుడివాడ పార్టీ ఆఫీసుల మీద దాడి చేశారు. చంద్రబాబు ఇంటి మీద దాడి చేసిన జోగి రమేష్‌కి మంత్రి పదవి ఇచ్చిన జగన్ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. పల్నాడులో ఎస్సీ, బీసీ, మైనారిటీలను ఇళ్ల నుంచి తరిమారు. జల్లయ్య, తోట చంద్రయ్యని చంపారు. మీ ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేస్తే అతన్ని పక్కన పెట్టుకున్నావు.

ఇంత అరాచకం చేసిన జగన్ డీజీపీ గురించి, లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. గ్లామర్ లేని భాష మాట్లాడే నీచులు, మానర్స్ లేకుండా మాట్లాడే ఉన్మాదులు, తల్లి.. చెల్లి గురించి నీచంగా మాట్లాడే సైకోలకు, విశ్వాస ఘాతుకలకు స్టాన్ఫర్డ్ యూనివర్సిటీలో చదివిన లోకేష్‌తో పోలికా అని దుయ్యబట్టారు. అందమంటే మీ దృష్టిలో గుండాయిజం, రౌడీయిజం, దోపిడీలు చేసేవాళ్లా? అని ప్రశ్నించారు. మీరు చేసిన ఆకృత్యాలను గమనించే ప్రజలు మీకు 11 స్థానాలు కట్టబెట్టారు. ఇంకా బుద్ధి మార్చుకోకపోతే ఈసారి అవి కూడా మిగలవని హితవుపలికారు.

# నదుల అనుసంధానంతో
# కరువు రహిత ఏపీ లక్ష్యం

- సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో శ్రీకారం
- ప్రతి ఎకరాకు నీరందించడమే ధ్యేయం
- సమర్థ నీటి వినియోగంతోనే రాష్ట్రం సస్యశ్యామలం
- అఖిల భారత ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో మంత్రి నిమ్మల




ఉదయ్‌పూర్ (చైతన్యరథం): నదుల అనుసంధానం, నీటి వనరుల సమర్థ వినియోగంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయవచ్చనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో అఖిల భారత స్థాయిలో జరుగుతున్న 2వ రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రుల మొదటి రోజు సమావేశంలో మంగళవారం మంత్రి రామానాయుడు మాట్లాడారు. ప్రఖ్యాత ఇంజనీర్ కేఎల్ రావు ఏనాడో చెప్పిన నదుల అనుసంధాన ప్రక్రియకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ఏపీలో శ్రీకారం చుట్టామని మంత్రి రామానాయుడు తెలిపారు.

విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు కోట్ల ఎకరాల భూ విస్తీర్ణం ఉండగా అందులో రెండు కోట్ల ఎకరాలు వ్యవసాయ యోగ్యంగా ఉందని చెప్పారు. రెండు కోట్ల ఎకరాల విస్తీర్ణంలో కోటి ఎకరాలకు ఇంకా నీటి వసతి కల్పించాల్సి ఉందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించి రాష్ట్రాన్ని కరవు రహిత ప్రాంతంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ జల చిత్రాన్ని ఆయన వీడియో రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లోని నీటి వనరులు, చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులు, జరుగుతున్న పనులు సవివరంగా తెలియజేశారు. వికసిత్ భారత్- 2047లో భాగంగా జల సంరక్షణ అంశాలపై రాష్ట్రంలో చేపట్టబోయే పనులను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశంలోనే మొదటిసారిగా 2017లో ఏపీ వారీమ్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టి, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వాటర్ మేనేజ్మెంట్ చేసి సమర్థనీటి వినియోగాన్ని సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని తెలిపారు. ఈ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా గతంలో కంటే ఈ ఏడాది రిజర్వాయర్లలో అదనంగా 53శాతం నీటి నిల్వ చేయగలిగామని వివరించారు. స్వర్ణాంధ్ర -2047లో భాగంగా అమలులోకి తీసుకొచ్చిన వాటర్ పాలసీ ద్వారా భూగర్భ జలాలు పెంపొందించడం, డ్రిప్, పైప్డ్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు.

## రాష్ట్ర దశ, దిశ మార్చే పోలవరం

గోదావరి నదిపై నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టు అత్యంత విశిష్టమైనదిగా మంత్రి రామా నాయుడు పేర్కొన్నారు. అత్యంత ఎక్కువ సామర్థ్యం తో.. 50లక్షల క్యూసెక్కుల వరద డిశ్చార్జి సామర్థ్యం తో 1128 మీటర్ల పొడవైన స్పిల్‌వే నిర్మించినట్లు మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే కృష్ణ, గోదావరి డెల్టాల స్థిరీకరణ జరుగు తుందని, సుస్థిర వ్యవసాయం సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా రాష్ట్ర దశ, దిశ మార గలదన్నారు. రాష్ట్రంలోని సాగు, తాగు, పారిశ్రామిక అవసరాల కోసం మరో 85 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించడం లో రాష్ట్రం అగ్రస్థానంలో ఉండడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశమే కారణమని చెప్పారు. భూగర్భ జలాల్ని కొలిచేందుకు 1810 జియో మీటర్లు ఏర్పాటు చేశామని,దేశంలోనే తొలిసారిగా బోర్ వెల్స్ కు కూడా జియో ట్యాగ్ చేసి వినియోగిస్తున్నట్లు తెలి పారు.ఆంధ్రప్రదేశ్‌లో జల సంరక్షణకు సంబంధించి, నీటి పొదుపు, వృథాను అరికట్టడం, వంటి చర్యలకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను గణాంకాలతో సహా మంత్రి రామానాయుడు వివరించారు.

## గరిష్ఠ నీటి వినియోగానికి కార్యాచరణ

వికసిత భారత్-2047లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ను కరువు రహిత రాష్ట్రంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా నిర్ణయించి ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారని మంత్రి రామా నాయుడు చెప్పారు. ఏపీలో ఉన్న ఐదు ప్రధాన నదులు, 35మైనర్ నదుల నుంచి జలాలని గరిష్ఠంగా వినియోగించుకుని రాయలసీమ లాంటి కరవ ప్రాంతాలకు నీటిని తరలించేలా కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

## ఆర్థికంగా సహకరించాలి

రాష్ట్రంలోని జలవనరుల అభివృద్ధికి, నీటి సంరక్షణకు, నీటి పొదుపు చర్యలకు, ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన సాగేందుకు ప్రధాని మోదీ, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అందిస్తున్న సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చొరవకు, ఇస్తున్న ప్రోత్సాహకానికి రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు, రాష్ట్రానికి సంబంధించిన మరి కొన్ని ప్రతిపాదిత నీటిపారుదల ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో ఆర్థిక సహకారంతో పాటు, అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని వేదికపైనున్న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను, ఉన్నతాధికారులను మంత్రి రామానాయుడు కోరారు.

# దళితద్రోహులకు జగన్‌రెడ్డి వత్తాసు

- దళితులపై దాడులు చేసిన వారికి వైసీపీ అధినేత అండ
- బాధిత దళిత కుటుంబాలను ఏనాడూ పరామర్శించని జగన్
- రౌడీలు, దొంగల కోసం మాత్రం జైలుయాత్రలు
- కొత్త జైలుపక్షికి పాత జైలుపక్షి ఓదార్పు
- జైల్లో వంశీతో జగన్ ములాఖత్‌పై మంత్రి అనగాని ఎద్దేవా



అమరావతి (చైతన్యరథం): గతంలో అధికారం కోసం బూటకపు ఓదార్పు యాత్ర చేసిన జగన్ రెడ్డి ... మరో బూటకపు జైలు యాత్ర నిర్వహించాడని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో అనగాని మాట్లాడుతూ గతంలో జైలుకు వెళ్లి వచ్చి మళ్లీ ఎప్పుడు జైలుకు వెళతాడో తెలియని పాత జైలు పక్షి.. కొత్తగా జైల్లో చేరిన మరో పక్షిని పలకరించడానికి వెళ్లిందని ఎద్దేవా చేశారు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత జగన్ మాట్లాడిన తీరు చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. రౌడీజయిం, దౌర్జన్యం చేసిన వంశీ జైలు కెళితే ఏదో ప్రజల తరపున పోరాటం చేసిన వ్యక్తిలా అతన్ని పరామర్శించడం సిగ్గులేని జగన్‌కే చెల్లిందన్నారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు దళితులపై యథేచ్ఛగా దమనకాండ సాగించారన్నారు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ చంపేసి మృత దేహాన్ని డోర్ డెలివరీ చేశాడని గుర్తు చేశారు. అయినప్పటికీ బాధిత దళిత కుటుంబాలను ఒక్కసారిగా కూడా పలకరించని జగన్ రెడ్డి ... రౌడీలు, దోపిడీ దొంగల కోసం మాత్రం జైలు యాత్రలు చేస్తున్నాడని విమర్శించారు. 2020 వరకు గన్నవరం నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరులా ఉండన్నారు. ఎప్పుడైతే అక్కడి స్థానిక ఎమ్మెల్యే వంశీ..వైసీపీ పంచన చేరాడో పరిస్థితులు భయంకరంగా మారాయన్నారు. వైసీపీ భావజాలాన్ని తలకెక్కించుకున్న వంశీ రౌడీయిజం చేయడం ప్రారంభించాడన్నారు. టీడీపీ ఆఫీసును తగుల బెట్టించాడని, దీనిపై ఫిర్యాదు చేసి, కేసు పెట్టిన దళితుడిని కిడ్నాప్ చేసి, కొట్టి, నానా హింసలు పెట్టి తప్పుడు స్టేట్‌మెంట్ ఇప్పించాడన్నారు. కాల్వలు, కొండలు, చెరువులు అన్నింటినీ మింగేసిన వంశీని మంచివాడని చెప్పడం ఒక్క జగన్ రెడ్డికి మాత్రమే చెల్లిందన్నారు. జగన్ రెడ్డి చేసిన పాపాలకు పరిహారం చెల్లించాల్సిందే.. గత ఐదేళ్లలో తప్పుచేసిన వారందరూ శిక్ష అనుభవించక తప్పదని మంత్రి అనగాని స్పష్టం చేశారు. వంశీ పార్టీ మారాక గన్నవరంలో చేసిన అరాచకాలు చూసి ప్రజలు ఎందుకు ఓటు వేసి గెలిపించామా అని బాధపడ్డారన్నారు. జగన్ అరాచకాలపై 8నెలలుగా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని, తమకు వచ్చే గ్రీవెన్స్‌లు చూసైనా ఎన్ని పాపాలు చేశాడో గ్రహించి జగన్ బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

# పేదల వైద్యం, ఆరోగ్యం పట్ల
# కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

కొండపి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పేదల వైద్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా కొండపిలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి ఆస్పత్రి లోని అన్ని వార్డులు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పలు రికార్డులు పరిశీలించి, అక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... పేదల వైద్యం, ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కొండపి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన పరికరాల్ని సమకూర్చి త్వరలోనే ఇక్కడే ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల ప్రజలపై ఆర్థిక భారం తగ్గి జరుగుమల్లి, కొండపి, మర్రిపూడి మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డు ఏర్పాటు చేస్తామని, రోగుల బెడ్ల వరకు ఆక్సిజన్ సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. గుండెపోటుకు ఈ ఆస్పత్రిలోనే వైద్యులు ప్రథమ చికిత్స అందించేందుకు అన్ని పరికరాలు ఉన్నాయని, గుండెపోటుకు గురైన వారు సుదూర ప్రాంతాలకు వెళ్లేముందు ఇక్కడికి వచ్చి ప్రథమ చికిత్స చేయించుకోవాల న్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి థియేటర్ లైట్ ని ఉచితంగా అందజేసిన రమేష్ సంఘమిత్ర ఆసుపత్రి యాజమాన్యానికి మంత్రి అభినందనలు తెలిపారు.జీబీఎస్ వ్యాధి కొత్తగా వచ్చింది కాదని, దీనిపై ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా జీబీఎస్ లక్షణాలు కనిపిస్తే వైద్యులు వెంటనే జీజీహెచ్‌కి పంపించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి డోలా సూచించారు.



# అరాచక శక్తులకు వత్తాసు సిగ్గుచేటు

- దళితుడిపై దాడి నిందితుడికి పరామర్శలా?
- పార్టీ కార్యాలయాలపై దాడి చరిత్రలో ఎక్కడా లేదు
- ఆ సంస్కృతికి మొదటిసారి తెరలేపింది జగన్‌రెడ్డే
- తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు

మంగళగిరి(చైతన్యరథం): గన్నవరం టీడీపీ కార్యాలయంలో దళితులు, యువకులు, మహిళలపై దాడి చేసి పార్టీ కార్యాలయం, అక్కడ ఉన్న కార్లు తగలబెట్టి పలువురిని గాయపరిచిన వ్యక్తికి వత్తాసు పలకడానికి జగన్‌రెడ్డికి సిగ్గుగా లేదా అని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. దేశ చరిత్రలోనే ఒక రాజకీయ పార్టీ కార్యాలయాలపైనా దాడి చేసిన ఘటనలు ఎక్కడా లేవు. అలాంటి నీచ చరిత్రకు తెరలేపడమే కాకుండా దాడిపై ఫిర్యాదు చేసిన వ్యక్తిని కిడ్నాప్ చేసిన వారిని వెనకేసుకు రావడం దుర్మార్గమని మండిపడ్డారు. పార్టీ కార్యాలయాలపై దాడి చేసిన సంస్కృతికి తెరలేపింది జగన్‌రెడ్డేనని విమర్శించారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయంపై దాడిపై ఫిర్యాదు చేసిన వ్యక్తిని కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురి చేసిన కేసులో అరెస్టయి జైలులో ఉన్న వంశీని సిగ్గులేకుండా పరామర్శకు వెళ్లారు. పరామర్శ తర్వాత తప్పుడు మాటలు మాట్లా డుతున్నారు. పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం వంటి ఘటనలు ఇదివరకు ఎప్పు డూ జరగలేదు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నా యని తెలిపారు.



ప్రశాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో పులివెందుల ఫ్యాక్షనిజాన్ని తీసుకు రావడానికి జగన్‌రెడ్డి, వారి గూండాలు ప్రయత్నించారు. ఎంతోమంది మేధావులు పుట్టిన గడ్డ ఈ కృష్ణా జిల్లా. స్వర్గీయ ఎన్టీఆర్, త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, కాశీ నాధుని మల్లికార్జునరావు, చండ్రా రాజేశ్వరావు, పుచ్చలపల్లి సుందరయ్య వంటి మేధావులు పుట్టిన కృష్ణా జిల్లాను రౌడీమూకలతో దాడి చేయించి జిల్లా ప్రతిష్టను దిగజార్చే విధంగా చేసిన నీచుడు జగన్‌రెడ్డి. జగన్ లాంటి అరాచక వ్యక్తుల అండ చూసుకునే వల్లభనేని వంశీ వంటి వారు అరాచకాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. పోలవరం గట్ల మీద మట్టి కొట్టేశారు..బ్రహ్మలింగం చెరువు మట్టి కొట్టేశారు..అక్రమంగా దాడులు చేసి భయభ్రాం తులకు గురిచేశారు. ఇసుపరాడ్లు పట్టుకుని రోడ్లపైన తిరుగుతూ మహిళలపై దాడులు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక దళిత వ్యక్తి సత్యవర్ధన్ ఫిర్యాదు చేస్తే కిడ్నాప్ చేసి దాడి చేసి అతనిని బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించి కేసును వాపస్ తీసుకునేలా చేసింది వల్లభనేని వంశీ కాదా? అని ప్రశ్నించారు. ఈరోజు సాక్ష్యాలతో సహా బట్టబయలైతే పోలీసులను బెదిరిస్తున్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేస్తున్న అధికారులను అసభ్యపదజాలంతో దూషిస్తున్నారు. ఇదేనా జగన్‌రెడ్డి నీ సంస్కా రం? ఒక నిందితుడిని కలవడానికి జైలుకు వచ్చి విచారణాధికారులను దూషించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాజకీయ చైతన్యం, మేధావులు పుట్టిన గడ్డపైకి దుర్మార్గులు చేరి నాశనం చేశారు. ఇలాంటి నేరస్తులకు జగ న్‌రెడ్డి వత్తాసు పలుకుతున్నారు. ఇలాంటి అరాచకాలు మరోసారి పునరావృత్తం కాకుం డా చూస్తామని తెలిపారు. క్యాసినోలు, కబ్జాలు, భూములు కొట్టేయడం, దాడులు లాంటి మరెన్నో ఘటనలు బయటకు వస్తున్నాయి. అధికారం ఉంది కదా అని కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ, కొడాలి నాని, జోగి రమేష్, పేర్ని నాని చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. చట్టం నుంచి ఎవరూ తప్పించు కోలేరని హెచ్చరించారు. పవి త్రమైన పార్టీ కార్యాలయాలపైన దాడులు చేయించారు.. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కేసు పెట్టిన దళిత యువకుడిని దుర్మార్గంగా కిడ్నాప్ చేసి బెదిరించి భయపెట్టిన కేసులో ఉన్న ప్రతిఒక్కరిపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్యలు తీసుకుంటాం.. ఇలాంటి ఘటనలు మరోసారి రాష్ట్రంలో జరగకుండా చర్యలుంటాయని హెచ్చరించారు.

# ఇదిగో సీసీ ఫుటేజ్.. జగన్‌రెడ్డీ సమాధానం చెప్పు?

- దళిత యువకుడిని కిడ్నాప్ చేసి బెదిరింపులు
- తప్పుడు వాంగ్మూలం ఇచ్చేలా వంశీ అరాచకాలు
- టీడీపీ కార్యాలయంపై వైసీపీ దాడుల్లో వాస్తవాలివే
- ఫిర్యాదు చేసేందుకే పోలీసుస్టేషన్‌కు వెళ్లాను
- ప్రశ్నించిన బీసీ నాయకుడిపైనా దాడి చేశారు
- గన్నవరంలో వంశీ అనుచరులు బరి తెగించారు
- నన్ను చంపేందుకు జగన్‌రెడ్డి గూండాల యత్నం
- ఘటనను వక్రీకరిస్తూ జగన్‌రెడ్డి నేడు అబద్ధాలు
- బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటే నేరస్తులేనా
- నేడు మూడు సింహాలంటూ మాట్లాడడం హాస్యాస్పదం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



మంగళగిరి(చైతన్యరథం): దళిత యువకుడిని కిడ్నాప్ చేసి బెదిరించి తప్పుడు వాం గ్మూలం ఇచ్చేలా ప్రేరేపించిన వంశీని జగన్‌రెడ్డి పరామర్శించడం సిగ్గుచేటు అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ అరాచకవాదితో ములాఖత్ అయ్యి బయటకు వచ్చి మీడియాతో పచ్చి అబద్ధాలా డుతున్నారు..ఐదేళ్లు నిస్సిగ్గుగా అబద్ధాలాడారు కాబట్టే ఎన్నికల్లో వైసీపీని 11 సీట్లకే పరి మితం చేశారు. ప్రజలు వాతలు పెట్టినా జగన్‌రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని మండిపడ్డారు. గన్నవరంలో ఫిబ్రవరి 20, 2023లో జరిగిన సంఘటనను పూర్తిగా వక్రీకరించి అవాస్త వాలను జోడించి ప్రజలను తప్పుదారి పట్టించాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. అకారణంగా నేను గన్నవరం వెళ్లి వందలమంది కార్యకర్తలను వెంటేసు కుని గన్నవరం వైసీపీ కార్యాలయంపై దాడికి వెళ్లినట్లు జగన్‌రెడ్డి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడు. వంశీ అరాచకాలను ప్రశ్నించిన మా పార్టీ సీనియర్ బీసీ నాయకుడు దొంతు చిన్నా ఇంటిపైనా నాటి ఉదయం దాడి చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశా రు. మా పార్టీ బీసీ సోదరుడికి అండగా నిలబడేందుకు వైసీపీ మూకల దాడిపై ఫిర్యాదు చేసేందుకు నేను, ప్రస్తుత గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి, దొంతు చిన్న గారిని వెంటబెట్టుకుని పోలీసుస్టేషన్‌కు వెళ్లాం. బీసీలకు రక్షణగా నిలబడేందుకు వెళ్లామని తెలిపారు.

## పోలీసులు, శాంతి భద్రతలపై వ్యాఖ్యలు హాస్యాస్పదం

వైసీపీ హయాంలో ఫిర్యాదు చేసినా నేరమే. గన్నవరంలో వల్లభనేని వంశీ చేసిన అరాచకాలు, యువ నాయకుడు లోకేష్‌పై ఇష్టానుసారంగా నోరుపారేసుకున్నాడు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహానుభావుడు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గా నికి వంశీ చెడ్డ పేరు తీసుకువచ్చాడు. గొప్ప గొప్ప వ్యక్తులు పెట్టిన ఉమ్మడి కృష్ణా జిల్లా ను అరాచకాలు, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మరుస్తుంటే వాటిని అడ్డుకునేందుకు నేను గన్నవరం వెళ్లాను. వందలమందితో నేను వైసీపీ కార్యాలయంపై దాడికి వెళ్లానని జగన్ రెడ్డి అంటున్నాడు... మా కార్యాలయంపై దాడి జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. వారి కార్యాలయంపై నేను దాడికి చేసినట్లు చిన్న మట్టిగడ్డనైనా ఎందుకు చూపించ లేదు? కర్రలు, రాడ్లు, పెట్రోల్ సీసాలతో నాపై జగన్ రెడ్డి మూకలు నన్ను చంపే ప్రయ త్నం చేశారు. నా బాడీగార్డులు నన్ను రక్షించారు. మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసు లు పెట్టి వేధించారు. అక్కడనుంచి నేను బయటపడితే పోలీసులు నన్ను అదుపులోకి తీసుకొని తొట్లవల్లూరు స్టేషన్‌కు తీసుకువెళ్లారు. జగన్‌రెడ్డి పథకం ప్రకారం స్టేషన్‌లో కరెంట్ కట్ చేయించి స్టేషన్‌ను ఖాళీ చేయించి జగన్‌రెడ్డి ప్రైవేట్ గూండాలను పంపి నాపై దాడి చేశారు. థర్డ్ డిగ్రీ టార్చర్‌కు వేదికగా స్టేషన్లను మార్చాడు. టీడీపీ మహిళా నాయకురాలు కళ్యాణిపై అక్రమ కేసులు బనాయించి ఇంటికెళ్లి మహిళ అని కూడా చూడకుండా దుస్తులు మార్చుకోనివ్వకుండా ఆమెను బలవంతంగా అరెస్ట్ చేసి వేధించా రు. జగన్‌రెడ్డి అతిక్రమించిన చట్టం లేదు. నేడు మూడు సింహాలు, పోలీసుల కర్తవ్యం, చట్టాలు, శాంతి భద్రతలు గురించి జగన్‌రెడ్డి పాఠాలు చెబుతుంటే హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీలపై జగన్‌రెడ్డి దమనకాండ

గన్నవరం సంఘటన జరగకముందే దాదాపు 30 మంది బీసీ నాయకులను జగన్‌రెడ్డి పొట్టన బెట్టుకున్నాడు. నడిరోడ్డుపై అతికిరాతకంగా తోట చంద్రయ్య పీక కోసి చంపిన మాటవాస్తవం కాదా? నందం సుబ్బయ్య, డాక్టర్ సుధాకర్, అనితా రాణి వంటి వారిని పొట్టనబెట్టుకున్నాడు. జగన్‌రెడ్డి హయాంలో బీసీలు, ఎస్సీ, ఎస్టీలను ఊచకోత కోశాడు. వారికి అండగా నిలబడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అండగా ఎవరు నిలబడినా వారిని నేరస్తులుగా జగన్‌రెడ్డి ముద్రించాడు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వారికి అండగా నిల బడ్డాడు. దళిత బిడ్డ వరప్రసాద్‌కు శిరోముండనం చేశారు. ఇన్ని రకాలుగా వేధించారు. నేడు దళిత వర్గానికి చెందిన యువకుడిని కిడ్నాప్ చేసి వేధిం చిన వ్యక్తిని పరామర్శించేందుకు జగన్‌రెడ్డి వెళ్లాడు. బలహీన వర్గాల వారిపై ఎవరు దాడి చేసినా నేను అండగా ఉంటా.. దళిత బిడ్డలను ఎవరు కిడ్నాప్ చేసినా తోడు ఉంటాననే సందేశం ఇవ్వడానికేనా జగన్‌రెడ్డి నువ్వు ములాఖత్ అయింది? అని ప్రశ్నిం చారు. దళిత బిడ్డను కిడ్నాప్ చేసి ఉంటున్న ఇంటికే తీసుకువెళ్లిన సీసీ ఫుటేజ్‌ను విడుదల చేశాం. ఇప్పుడు వంశీ ఉత్తముడని, ఏ పాపం తెలియదని జగన్‌రెడ్డి చెప్పగలడా? దళితులపై దాడులు జరుగుతుంటే చూస్తే ఉండే ప్రభుత్వం కాదు. బీసీలు, దళితులపై చిన్న గీత పడినా ఉపేక్షించేది లేదు. చట్ట ప్రకారం వంశీని అరెస్టు చేశారని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# ముస్లింల మోముపై మళ్లీ చిర్నవ్వు!

- మైనార్టీల అభ్యున్నతికి కూటమి కంకణం
- ఇమామ్, మౌజమ్‌లకు సర్కారు శుభవార్త
- ఆర్నెల్ల గౌరవ వేతనంగా రూ.45 కోట్లు విడుదల
- బడ్జెట్‌లో ముస్లింలకు రూ.4,376 కోట్లు కేటాయింపు
- ఐదేళ్లపాటు ముస్లింలను దగాచేసిన జగన్‌రెడ్డి
- వైసీపీ హయాంలో ఆవిరైన ముస్లిం సంక్షేమం..



రాష్ట్రంలో ఉన్నది ముస్లిం మైనార్టీల సంక్షేమం కోరే ప్రభుత్వమని మరోసారి నిరూపితమైంది. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ముస్లిం మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. తాజాగా ఇమామ్ మౌజమ్‌లకు గౌరవ వేతనం ఆరు నెలల బకాయిలు విడుదల చేసింది. విడుదల చేసిన రూ.45 కోట్ల నిధులు.. ఏప్రిల్ నుంచి పెట్టిన బకాయిలు ఇమామ్ మౌజమ్‌లకు అందుతాయి. ఎన్నికలవేళ మైనార్టీలకు అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీలకు అండగా నిలుస్తూ వస్తున్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలపట్ల జగన్‌రెడ్డి చూపించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. రాష్ట్రంలో అనేకమంది ముస్లింలపై దాడులు జరిగినా, 8 మందిని హత్య చేసినా ఒక్కరినీ అరెస్ట్ చేయలేదు. అటు పాదయాత్రలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా... గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశాడు. ఐదేళ్ల బడ్జెట్‌లో కూడా ముస్లిం మైనార్టీలకు అరకొర నిధులు కేటాయించి ఖర్చు చేయకుండా వదిలేశాడు. షాదీఖానాలు, ఇతర మైనార్టీ కమ్యూనిటీ భవనాలను గత టీడీపీ ప్రభుత్వం నిధులు కేటాయించి నిర్మించింది. వాటికి చిన్న చిన్న మరమ్మతులు కూడా ఐదేళ్లపాటు చేయకుండా జగన్‌రెడ్డి కాలయాపన చేశారు. ఇలా ప్రతి విషయంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధిని అడ్డుకున్నాడు. ఇమామ్ మౌజమ్‌లకు ఇస్తామన్న గౌరవ వేతనం ఇవ్వకుండా నిలిపివేశాడు. ముస్లిం మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తోంది. జగన్‌రెడ్డి పెట్టిపోయిన రూ.45 కోట్లు బకాయిలు విడుదల చేసింది. ఇమామ్, మౌజమ్‌లకు ఏప్రిల్ నుంచి ఆరు నెలల గౌరవ వేతనం అందనుంది.

## 2014 -2019 ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు సంక్షేమం పండుగ

రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక పథకాలను తీసుకొచ్చింది. విజయవాడలో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణానికి రూ.23 కోట్లు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరయ్యింది. అలాగే కడపలో రూ.13 కోట్ల రూపాయులతో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణం జరుగుతుంది. మైనార్టీ సంక్షేమ నిధులు మైనార్టీలకే ఖర్చు చేశారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రూ.325 కోట్లతో 49,682 మందికి ఆర్థిక సాయం అందజేశారు. విదేశీ విద్యకు రూ.10 లక్షలు ఇచ్చి... 527 మందిని విదేశాలకు పంపించారు. దుల్హన్ పథకం కింద 30వేలమందికి ఒక్కొక్కరికి రూ.50వేలు అందజేశారు. రంజాన్ మాసంలో ప్రత్యేకంగా రూ.20.25 కోట్లు ఖర్చు చేసింది. ఐదేళ్లపాటు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసింది. మసీదుల మరమ్మతులకు ఒక్కో జిల్లాకు ఏడాదికి రూ.2.5 కోట్లు ఖర్చు చేసింది. షాదీఖానాలకు రూ.50 కోట్లు వెచ్చించింది. విజయవాడ, కడపలో హజ్ హౌస్‌ల నిర్మాణం, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది. దూదేకుల ఫెడరేషన్‌కు రూ.40 కోట్లు ఖర్చు చేశారు. ఇలా అడుగడుగునా ముస్లింల అభివృద్ధికి చంద్రన్న ప్రభుత్వం పాటుపడింది.

## జగన్‌రెడ్డి కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసం

ఇచ్చిన మాట నిలబెట్టుకునే స్వభావం చంద్రబాబుది అయితే... మాటిచ్చి మడమతిప్పి ద్రోహం చేయడం జగన్ నైజం. జగన్‌రెడ్డి ఐదేళ్లపాటు మైనార్టీలను దోకా చేశారు. ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయకపోగా.. 2014- 2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన అనేక పథకాలను రద్దు చేసి ముస్లిం మైనార్టీలకు తీరని ద్రోహం చేశారు. మైనార్టీ సంక్షేమ నిధులు రూ.1,483.62 కోట్లు దారి మళ్లించాడు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్వీర్యం చేశాడు. ఐదేళ్ల కాలంలో ఒక్కరికీ రుణాలివ్వలేదు. ముస్లింలను విదేశీ విద్యకు దూరం చేశాడు. దూదేకుల ఫెడరేషన్‌కు ఐదేళ్ల కాలంలో కేవలం రూ.1.4 కోట్ల నిధులు మాత్రమే వెచ్చించారు. విజయవాడలో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణానికి రూ.23 కోట్లు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైంది. అలాగే కడపలో రూ.13 కోట్ల రూపాయలతో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణం జరుగుతుంది. ఈ రెండింటి నిర్మాణాలకు 2019 -2024 మధ్యకాలంలో నిధులు కేటాయించకపోగా.. ఉన్నవాటిని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడు. వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 వేల ఎకరాలకు సంబంధించిన వక్ఫ్ భూముల్లో 32 వేల ఎకరాలు కబ్జాకు గురైనా.. జగన్‌రెడ్డి పట్టించుకోలేదు. దుల్హన్ పథకం కింద పెళ్లి కానుకలను రూ.లక్షకు పెంచుతానని ప్రకటించిన జగన్‌రెడ్డి... రెండేళ్లల్లో ఒక్కరంటే ఒక్కరికీ ఇవ్వలేదు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక పూర్తిగా నిలిపేశారు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి... అన్ని రంగాల్లో మైనార్టీల అభివృద్ధికి జగన్‌రెడ్డి అడ్డుపడ్డాడు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.4,376 కోట్ల నిధులు

ఇప్పుడు -కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సంక్షేమంపై దృష్టిపెట్టింది. 2024 -2025 ఆర్థిక బడ్జెట్‌లో రూ.4,376 కోట్ల నిధులు కేటాయించి... మైనార్టీలకు చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీట వేసింది. అలాగే మైనారిటీ యువత జీవనోపాధి కల్పనకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు మైనారిటీ ఆర్థిక సహకార సంస్థకు రూ.173 కోట్లు ప్రతిపాదించింది. ఇందుకు ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమానికి రూ.208 కోట్లు ఇవ్వనుంది. అలాగే ఉర్దూ అకాడమీకి రూ.5.3 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. షాదీ ఖానా, కమ్యూనిటీ నిర్మాణానికి రూ.2.90 కోట్లు నిధులు ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో మరిన్ని మైనార్టీ పథకాల అమలుకు మరో రూ.104 కోట్లు ఖర్చు చేయబోతోంది. నేషనల్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద రూ.300 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపింది. మైనార్టీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి జన వికాస్‌కు రూ.26.13 కోట్లు మ్యాచింగ్ గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఏపీజే అబ్దుల్ కలాం ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ స్కీమ్‌కు చంద్రన్న ప్రభుత్వం రూ.8.86 కోట్లు కేటాయించింది. అసంపూర్తిగా ఉన్న షాదీ ఖానాలు, మైనార్టీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. ఇలా అన్ని విధాలుగా ముస్లిం మైనార్టీలను అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తోంది.

- ప్రవీణ్ బోయ,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# కొండవీటి కోట.. పర్యాటకంగా మరింత అభివృద్ధి

- సినిమా షూటింగులకు అనుకూల ప్రదేశం
- పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్



పల్నాడు (చైతన్యరథం): కొండవీటికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొండవీటికోట ప్రాంతం సినిమా షూటింగులకు అనువైన ప్రదేశమన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొండవీటి కోటను చిలకలూరిపేట ఎమ్మెల్యే పుల్లారావు ఆధ్వర్యంలో అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కొండవీటి కోటను అభివృద్ధి చేయడానికి నాడు సీఎం చంద్రబాబు నాయుడు రూ.40 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. దీంతో కోటపైకి రోడ్డు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. రానున్న కాలంలో కొండవీటి కోటను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరం అయితే పర్యాటకశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు.

గ్రామీణ వాతావరణ నేపథ్యంలో కొండవీటి కోటపై హీరో శివాజీ నటిస్తూ, నిర్మిస్తున్న సినిమా షూటింగ్‌కు మంగళవారం మంత్రి హాజరయ్యారు. పల్నాడు ప్రాంతంలో సినిమా షూటింగ్ జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కే పరిమితం అయిన సినిమా ఇండస్ట్రీని, ఏపీకి కూడా ఆహ్వానిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# జగన్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- పోలీసులను బెదిరించేలా మాట్లాడటం సరికాదు
- ఇప్పుడున్న పోలీసులు మీ హయాంలో పనిచేసిన వారే
- చట్టాలను గౌరవించని వారికి పోలీసులు సెల్యూట్ చేయరు
- పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం

విజయవాడ (చైతన్యరథం): మాజీ సీఎం జగన్ పోలీసులపై బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలని ఏపీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు హితవు పలికారు. పోలీసులనుద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని, పోలీసు అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతామని మాట్లాడటం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోలీసుల మనోభావాలు,ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా బెదిరించేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు గత ఎనిమిది నెలల కిందట వైసీపీ ప్రభుత్వంలో పని చేసిన వారేననే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలకు, వర్గాలకు, రాగద్వేషాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారి పోయిందని వ్యాఖ్యానించడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పోలీసులు ఎప్పుడూ చట్టానికి, ధర్మానికి, న్యాయానికి, సత్యానికి సంకేతాలైన ఆ నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తారని స్పష్టం చేసారు. చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వారికి సెల్యూట్ చేయరన్నారు. జగన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని జిల్లా జైలులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ములాఖత్‌లో మంగళవారం జగన్ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వంశీని తప్పుడు కేసుల్లో అన్యాయంగా ఇరికించారని ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# గుంటూరులో బద్వేల్ వైసీపీ నేత హల్‌చల్

- జైలుకు వెళ్లి వచ్చి దాడి చేసేందుకు యత్నం
- కాపాడాలంటూ గ్రీవెన్స్‌లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీ తీసుకుని పరిష్కరించిన మంత్రి అనగాని



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించి న అర్జీల స్వీకరణ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పీతల సుజాతలు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేశారు. వైసీపీకి చెందిన బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ యర్రగొల్ల గోపాల స్వామి గుంటూరులో ఉంటున్న తమపై దాడికి యత్నిస్తున్నారని ఫిర్యాదు చేశాడు. తమ ది వాస్తవానికి బద్వేల్ మండలం ఎల్లుగారిపల్లె గ్రామం కాగా అక్కడ నుంచి వచ్చి గుంటూరులో ఉంటున్నట్లు చెప్పారు. ఓ భూ కేసులో గోపాలస్వామి జైలుకుపోవడంతో దానికి కారణం తానేనని కక్ష పెంచుకుని తమపై దాడి చేసేందుకు రెక్కీ నిర్వహిస్తున్నా రని తెలిపారు. వారిపై చర్యలు తీసుకుని తమకు ఇబ్బంది లేకుండా చూడాలని మురా రాజన్న కోరారు. అర్జీల స్వీకరణ అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని మాట్లాడుతూ వస్తున్న అర్జీల్లో ఎక్కువ భాగం కుటుంబసభ్యుల మధ్య తగాదాలే ఉన్నాయని, కోర్టుల్లో తేల్చుకోవాల్సిన అర్జీలు కూడా ఉన్నట్లు చెప్పారు. వాటి కోసం గ్రీవెన్స్‌లో ప్రత్యేకంగా లాయర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

– తమ భూమిని తమకు తెలియకుండా నరసరావుపేటలో దార్ల వీరభద్రాచారి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి తదితరులు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పల్నాడు జిల్లా దుర్గి మండలానికి చెందిన షేక్ షైనా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

– అన్నమయ్య జిల్లా గాలివీడు మండలానికి చెందిన ఎం.శ్రీనివాసరాజు తన సమస్యను వివరిస్తూ తన భూమిని రౌడీషీటర్ లాక్కుని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారించి తనకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశాడు.

– శ్రీ సత్యసాయి జిల్లా గంటాపురం గ్రామానికి చెందిన ఎమ్.వెంకటేష్ విజ్ఞప్తి చేస్తూ.. తనను మోసగించి సంతకం చేయించుకుని చిట్రా శివయ్య అనే వ్యక్తి తన భూమిని కొట్టేశాడని వివరించారు. అతని నుంచి తనకు రావాల్సిన భూమిని ఇప్పించాలని అభ్యర్థించాడు.

– తాను సైబర్ క్రైమ్ వల్ల రూ.8,00,000 లక్షలు పోగొట్టుకున్నానని.. దానిపై ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు తీసుకోవడం లేదని కడప జిల్లా కడపకు చెందిన పెంచ లయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. కేసు తీసుకుని సైబర్ మోసగాళ్లపై చర్యలు తీసుకునేలా చూడాలని అభ్యర్థించాడు.

– తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి గ్రామానికి చెందిన కె.ధనుం జయరావు సమస్యను వివరిస్తూ గ్రామంలో తాము ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు మంజూరు అయినా అడంగల్‌లో ఇనాం భూమిగా ఉందని తెలిపారు. ఇనామ్ భూమి నుంచి రైతువారి పట్టా భూమిగా వెబ్ పోర్టల్‌లో మార్చాలని కోరారు.

– ఏలూరు జిల్లా ఏలూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఫణికుమార్ విజ్ఞప్తి చేస్తూ తాను సివిల్ ఇంజనీరింగ్ చదువుకున్నానని పాత గవర్నమెంట్ రెండేళ్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి మిగిలిన రెండేళ్లు ఇవ్వకపోవడంతో సర్టిఫికెట్లు కాలేజీలో ఉండిపోయాయని చెప్పారు. దయచేసి పెండింగ్ ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు ఇచ్చేలా చూడాలని అభ్యర్థించాడు.

– తమ ఆధీనంలో ఉండి అనుభవంలో ఉన్న పొలాన్ని చిలమత్తూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో సంబంధం లేని.. ఎటువంటి దస్తావేజులు లేని వ్యక్తులకు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని ఎన్.శ్రీధర్ తెలిపాడు. విచారించి అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు.







## మైనార్టీలకు అండగా చంద్రబాబు



- ఇమామ్, మౌజమ్‌లకు రూ.45 కోట్ల నిధులు
- గత ప్రభుత్వం నిలిపేసిన బకాయిలు విడుదల
- 2024-25 బడ్జెట్‌లో రూ.4,376 కోట్లు
- వైసీపీ హయాంలో మైనార్టీలకు రక్షణ లేదు
- ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేశారు
- ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షరీఫ్

మంగళగిరి(చైతన్యరథం): ముస్లింలకు టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా అండగా నిలుస్తూ వస్తుందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు ఇమామ్ మౌజంలకు గౌరవ వేతనం ఆరు నెలల బకాయిలు విడుదల చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబుకు వారి తరఫున ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లింలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఇమామ్, మౌజమ్‌లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం నిలిపివేశారు. ఆరు నెలల బకాయిలు రూ.45కోట్లు నేడు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మొత్తం నిధులు ఏప్రిల్ నెల నుంచి ఇమామ్ మౌజమ్‌లకు అందుతాయని తెలిపారు.ఎన్నికల ముందు మైనార్టీలకు అండగా ఉంటామని చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి న్యాయంచేశారని కొనియాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే స్వభావం చంద్రబాబుది అయితే...ఇచ్చినమాట మరిచిపోయి ద్రోహంచేయడం జగన్‌రెడ్డి స్వభావమని విమర్శించారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు మైనార్టీలను దోకా చేశారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయకపోగా 2014-2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన అనేక పథకాలను రద్దు చేసి మైనార్టీలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఇమామ్ మౌజమ్‌లకు ఇప్పటికే ప్రభుత్వం రూ.90 కోట్ల నిధులు విడుదల చేసిందని, ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజమ్‌లకు రూ.5 వేల చొప్పున నెలకు గౌరవ వేతనం లభిస్తుందని చెప్పారు.

## పోలీసులకు బెదిరింపులు సమంజసమేనా?

- తీరు మార్చుకోకుంటే వైసీపీ భూస్థాపితమే
- నాడు అరాచకాలపై ఎప్పుడైనా స్పందించారా?
- వంశీని అప్పుడు రౌడీ, బకాసురుడు అన్నావ్
- నేడు ఆయనను మహాత్ముడిలా చూస్తున్నారా?
- మేనిఫెస్టోలో ఆ ప్రకటన చేసే దమ్ముందా?
- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తీరు మార్చుకోకుంటే ప్రజలు వైసీపీని భూస్థాపి తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 23, 2018న బ్రహ్మలింగయ్య చెరువు గట్టు మట్టి 1500 ఎకరాలు అమ్మారని వంశీని మట్టికాసురుడు, బకాసురుడు, రౌడీ అని విమర్శించిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు అదే వంశీని మహాత్ముడిలా చూస్తున్నారా? అని ప్రశ్నించారు. ఫేక్ భూ పట్టాల కేసులో అప్పటి తహసీల్దారు పేరును జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే తొలగించలేదా? అదే తహసీల్దారును గన్నవరం ప్రధానమైన మండలంలో కొన్ని సంవత్సరాల పాటు కొనసాగించలేదా? అని దుయ్యబట్టారు. బూతులు తిట్టే వారికి మంత్రి పదవులు ఇచ్చి జగన్‌రెడ్డి ప్రోత్సహించలేదా? తెలుగు భాషపై దాడి చేసి ప్రజల తిరస్కరణకు గురై జగన్ 11 సీట్లకు పరిమితం కాలేదా? తన ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అరాచ కాలపై ముఖ్యమంత్రి హోదాలో జగన్ ఒక్కసారి అయినా స్పందించారా? చంద్రబాబు నుంచి బీ-ఫామ్ తీసుకుని ఎదిగిన వంశీ, కొడాలి నాని లాంటి వారిని చూసి బాబు గారు భయపడతారా? వృత్తి ధర్మం నిర్వహిస్తున్న పోలీసులను బెదిరించడం జగన్‌రెడ్డికి సమంజసమా? అంటూ ఆయన నిలదీశారు. పార్టీ మారారని కాసరనేని రంగబాబుపై దాడి చేసి ఆయన కాళ్లు విరగ్గొట్టారు..మాదల శ్రీనివాసరావు షాపులు నేలమట్టం చేయించారు.. ఇలాంటి అరాచకాలపై జగన్ ఒక్కరోజైనా స్పందించారా? అని గుర్తు చేశారు. సీట్లు ఎక్కువ వస్తేనే అసెంబ్లీకి వస్తానని 2029 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని సవాల్ విసిరారు. జగన్‌రెడ్డి విధానాలు నచ్చకనే ప్రజలు వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని వ్యాఖ్యానించారు. జగన్ తన తీరు మార్చుకోకుంటే ప్రజలు వైసీపీని భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, మంచిచెడు గుర్తించి మాట్లాడితే మంచిద ని హితవు పలికారు.

# ప్రజారోగ్యానికి బాబు రక్ష

జన జీవనాన్ని అనునిత్యం ప్రభావితం చేసే ఆరోగ్యాన్ని మొదటి ప్రాధాన్యతగా భావించి చంద్రన్న ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి రూ.18,421 కోట్లు కేటాయించింది. గత ఏడాది బడ్జెట్‌కంటే 23 శాతం అధికంగా కేటయింపులు చేయడం ప్రజారోగ్యంపై చంద్రబాబు సర్కారుకువున్న చిత్తశుద్ధికి నిదర్శనం. జగన్‌రెడ్డి ప్రభుత్వం అరకొర బడ్జెట్ కేటాయింపులతో వైద్యరంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్షే అయింది. కానీ కూటమి ప్రభుత్వం "అందరికీ ఆరోగ్యం" లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

స్టెమి కార్యక్రమం పునరుద్ధరించేందుకు సమగ్ర కార్యాచరణ రూపకల్పన, క్యాన్సర్ నివారణకు, ఇతర ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు చేపడుతున్న ఇంటింటి సర్వే, అంగన్వాడీ కేంద్రాల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించడంవంటి వాటికి బడ్జెట్‌లో ప్రాధాన్యతనివ్వడం ప్రజారోగ్యానికి ప్రభుత్వ ప్రాధాన్యతను తెలియజేస్తోంది.


గ్రామస్థాయిలో సైతం గర్భిణిలకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ సేవలు ప్రారంభించారు. అన్ని ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్‌కార్డ్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు చొరవతో నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్రం నుంచి రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి. రాష్ట్రంలో 5 స్కిల్‌సెంటర్లు, 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వనున్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 300 పడకల స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు అడుగులేస్తోంది చంద్రన్న ప్రభుత్వం. "గుండెకు భరోసా" పేరిట గుండె జబ్బులున్న వారిని ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ. 40,000 ఖరీదు చేసే (ువఅవష్వజూశ్రీఘంవ) ఇంజక్షన్‌ని ఉచితంగా అందిస్తోంది. ఈ ఇంజక్షన్‌ని ఉపయోగించుకొని ఇప్పటివరకు 2,000 మందిదాకా ప్రాణాపాయం నుండి బయటపడ్డారు.

## ఆరోగ్య భీమాతో ధీమా

2014-19 మధ్య టీడీపీ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కోటి 30 లక్షలమందికి ఉచిత వైద్య సేవలు అందించి ఐదేళ్లలో రూ.5,330 కోట్ల వ్యయంతో 18 లక్షలమంది రోగులకు లబ్ధి చేకూర్చారు. గుండె, ఊపిరితిత్తులు, మూత్ర పిండ మార్పిడి లాంటి క్లిష్టతరమైన ఆపరేషన్లను కూడా పథకంలో చేర్చడమే కాకుండా వినికిడి లోపమున్న చిన్నపిల్లలకు కాక్లియర్ ఇంప్లాంటేషన్‌కు రూ.6 లక్షలు అందించారు.

గడిచిన ఐదేళ్లలో జగన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పేరుతో హడావుడి చేశాడు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు కోట్ల రూపాయల బకాయిలు పెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశాడు. జగన్మోహన్ రెడ్డి నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలు పెట్టిన రూ.2500 కోట్లలో రూ.1800 కోట్లను కూటమి ప్రభుత్వం ఇప్పటికే క్లియర్ చేసింది. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలు అందించబోతోంది. ఏప్రిల్ 1నుంచి రాష్ట్రంలోని 5 కోట్లమంది ప్రజలకు హైబ్రిడ్ విధానంలో ఎటువంటి జాప్యం లేకుండా 25లక్షల రూపాయల ఆరోగ్య సేవలందించే భీమా విధానానికి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జగన్‌రెడ్డి కోమాలోకి నెట్టిన సీఎంఆర్‌ఎఫ్‌కు చంద్రబాబు తిరిగి ప్రాణం పోశారు. ప్రాణాపాయంలో అల్లాడుతున్న పేద రోగుల అవస్థలకు చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు 7,523 మందికి లబ్ది కలిగేలా రూ.124కోట్లు సీఎంఆర్‌ఎఫ్ కింద నిధులు విడుదల చేశారు.

అధికారంలోకి వస్తూనే గిరిజనులకు డోలీ అవస్థలు తప్పించేందుకు కంటైనర్ ఆస్పత్రుల ఏర్పాటు, గిరిజన గర్భిణీలకు సంరక్షణా వసతి



గృహాలు, గిరిజనులకు పోషకాహారం కోసం ఫుడ్ బాస్కెట్‌వంటి పథకాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. అలాగే వైసీపీ హయాంలో నిర్వీర్యమైన 108, 104 సర్వీసులను ఆపదలో ఉన్నవారిని ఆదుకునే దిశగా పునరుద్ధరించడం శుభ పరిణామం. 104, 108 వాహనాలను ఒకే సర్వీస్ ప్రొవైడర్ కిందకు తెస్తూ రూ.60 కోట్లతో 190 కొత్త 108 అంబులెన్సులను తేనున్నారు. జగన్ సర్కారు పక్కనపెట్టిన మహా ప్రస్థానం వాహనాలతో పాటుగా 58 కొత్త వాహనాలను అందుబాటులోకి తెచ్చింది. జగన్‌రెడ్డి హయాంలో జీతాలందక నానా తిప్పలు పడ్డ 108 సిబ్బందికి రూ.4000 అదనపు జీతం కానుకగా ఇవ్వనుంది కూటమి ప్రభుత్వం.

## పేదలకు తక్కువ ధరకే మందులు

పేదలకు తక్కువ ధరలోనే నాణ్యమైన మందులు అందించి వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 1,800 దుకాణాల ఏర్పాటుకు బీ ఫార్మసీ, డీ ఫార్మసీ చదివిన బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులకు ఆయా కార్పొరేషన్ల ద్వారా జనరిక్ దుకాణం ఏర్పాటుకు 50శాతం రాయితీ ప్రభుత్వం అందించనుంది. దుకాణం ఏర్పాటుకు రూ.8లక్షల వరకు ఖర్చయితే లబ్ధిదారులు వారి డబ్బు ఒక్క రూపాయి కూడా పెట్టాల్సిన పనిలేకుండా 50శాతం అంటే రూ.4 లక్షలు రాయితీని ప్రభుత్వం నేరుగా బ్యాంకుకే జమ చేస్తుంది. మిగతా డబ్బులు బ్యాంకు ద్వారా రుణం ఇప్పిస్తారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 - ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా వైద్య సేవలను మెరుగుపరిచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా చంద్రబాబు ప్రభుత్వం భారీ లక్ష్యాలను పెట్టుకుంది. ఆయుష్ రంగంలో పరిశోధనలతోపాటు యోగా, ప్రకృతి వైద్యంపట్ల ప్రజల్లో అవగాహన మరింత పెంచుతూ ప్రస్తుతం ఉన్నవాటికి అదనంగా 2047నాటికి మరో 120 ఆయుష్ మందిరాలు ఏర్పాటు చేయడం, రాష్ట్రంలో నమోదయ్యే మరణాల్లో 68శాతం వరకు జీవనశైలి వ్యాధులకు సంబంధించినవి కాగా వీటిని గణనీయంగా తగ్గించేందుకు 2029 నాటికి వైద్య కళాశాలలు, జిల్లా ఆసుపత్రుల్లో క్యాథ్‌ల్యాబ్స్, రేడియో థెరపీ కేంద్రాలను ఏర్పాటుచేయడం, ప్రస్తుతం 70.6 సంవత్సరాలుగా ఉన్న రాష్ట్ర ప్రజల ఆయు ప్రమాణ సగటును 2029 నాటికి 77ఏళ్లు, 2047నాటికి 85 ఏళ్లకు తీసుకెళ్లాలనే లక్ష్యంగా పెట్టుకుంది. వృద్ధులకు ప్రతి ఏడాది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన వ్యాధులకు ప్రాథమిక దశలోనే వైద్యం అందించడం, 2047 నాటికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఆరోగ్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు, డే-కేర్ విధానంలో ప్రాంతీయ ఆసుపత్రుల్లో కార్డియాలజీ/ టెలిమెడిసిన్ యూనిట్ల ఏర్పాటు చేయడం, గర్భిణులు, పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమాల నిర్వహణ. లైఫ్-స్టైల్ కోచ్‌లుగా సీహెచ్‌ఓలను తయారు చేయడం, జీవనశైలి వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా వైద్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ల ఏర్పాటు చేయడం, రోడ్డు ప్రమాదాల ద్వారా ప్రాణాలు విడిచే వారి సంఖ్య తగ్గించేలా విశాఖ, గుంటూరు, కర్నూలు నగరాల్లో ప్రాంతీయ పారా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు చేయడం, జాతీయ, రాష్ట్ర రహదారుల దగ్గర్లోని పీహెచ్‌సీల్లో ట్రామా కేసులపై శిక్షణ పొందినవారిని అందుబాటులో ఉంచటం, రాష్ట్రంలో ప్రతి లక్షకు 16.8మంది ఆత్మహత్యలకు పాల్పడుతుండగా దీన్ని లక్షకు 0.5కు తీసుకురావడానికి చర్యలు చేపట్టడం, 2029నాటికి పీహెచ్‌సీ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ కౌన్సెలర్లను నియమించడం, టెలి-మెంటల్ హెల్త్ సర్వీసెస్ అభివృద్ధి చేయడం, వృద్ధుల (జెరియాట్రిక్ కేర్) ఆరోగ్య సంరక్షణ చర్యల మెరుగుకు చర్యలు, విశాఖలో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ ఫర్ జెరియాట్రిక్ మెడిసిన్ ఏర్పాటు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని సికిల్‌సెల్, రక్తహీనత కేసుల గుర్తింపునకు ప్రత్యేక శిబిరాలు, వైద్య సేవల మెరుగుకు విశాఖలో రాష్ట్ర హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు, నైతిక విద్యలో భాగంగా 'ఫ్యామిలీ డే' కింద కార్యక్రమాల నిర్వహణ, రోగుల చికిత్స వివరాలతో 'డిజిటల్ హెల్త్ ప్రొఫైల్', ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ బలోపేతం వంటివి ఈ విజన్‌లో ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి.

## జగన్ హయాంలో నరక కూపాలైన ప్రభుత్వాసుపత్రులు

జగన్ హయాంలో ఏపీలో ఆర్థిక సంక్షోభంతో పాటు ఆరోగ్య సంక్షోభమూ తలెత్తింది. లక్షల కోట్లు అప్పులు తెచ్చి తాడేపల్లి ఖజానా నింపుకున్నారు తప్పించి ప్రభుత్వ ఆసుపత్రులకు విదిల్చింది లేదు. ప్రజల ప్రాణాలను ఫణంగాపెట్టి కేంద్ర ఆర్థిక సంఘం, జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతోపాటు, రాష్ట్ర ఆరోగ్యశాఖ నిధులనూ ఇష్టారాజ్యంగా దారి మళ్ళించాడు.

2014నాటికి ఒక వ్యక్తి ఆరోగ్యంపై భారం రూ.5వేలు

2019నాటికి టీడీపీ ప్రభుత్వ చర్యలతో ఆ భారం రూ.950కి దిగింది.

2024నాటికి వైసీపీ అసమర్థ చర్యలతో ఆ భారం రూ.4000కి పెరిగింది.

వైద్యరంగానికి బడ్జెట్‌లో 4 శాతం కేటాయించాలని 14వ ఆర్థికసంఘం స్పష్టం చేసినా.. వైసీపీ ప్రభుత్వం కేటాయించింది కేవలం 1 శాతమే. మందులు, సర్జికల్స్ మరియు ఇతర వైద్య సేవలు అందించిన గుత్తేదారులకు పెద్దమొత్తంలో బిల్లులు బకాయిలు పెట్టడంతో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకురాక ఆస్పత్రుల్లో సౌకర్యాల కల్పన, పీహెచ్‌సీల నిర్మాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. జగన్‌రెడ్డి నిర్లక్ష్యంతో వైద్య పరికరాల సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో ఏకంగా ఏఐఎంఈడీ ఆంధ్రప్రదేశ్‌కి రెడ్ నోటీస్ ఇచ్చిన దుస్థితి. కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్‌లో పెట్టడంపై హైకోర్టు మొట్టికాయలు వేయటంతో సీఎస్ కోర్టుకు హాజరై వివరణ ఇచ్చుకోవల్సిన పరిస్థితి ఎదురైనా.. నాటి జగన్ సర్కారు తీరు మార్చుకోలేదు. ఔషధాలు, సర్జికల్ సామగ్రి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.900 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది.

## కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సైతం దోపిడీ

ఆరోగ్య శాఖకు కేంద్రం విడుదల చేసిన కోట్ల రూపాయల నిధులను సైతం దోచేసింది జగన్ ప్రభుత్వం. 2023-24లో ఆరోగ్య శాఖకు కేంద్రం విడుదల చేసిన నిధులు రూ.2413 కోట్లు పక్కదారి పట్టించడమేగాక.. 15వ ఆర్థిక సంఘం ఏటా రూ.500 కోట్లు చొప్పున ఇచ్చే నిధులనూ జగన్ సర్కారు మాయంచేసి యూసీలు ఇవ్వకపోడంతో కేంద్ర ఆర్థిక సంఘం ఈ ఏడాది ఇవ్వాల్సిన రూ.540 కోట్లు నిలిపేసింది. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద ఆరోగ్యశాఖలో దాదాపు 20 పథకాలకు సంబంధించి కేంద్రం విడుదల చేసిన నిధులు జగన్ సర్కార్ మాయం చేయడంతో.. రూ.1000 కోట్ల కేంద్ర నిధులు నిలిచిపోయాయి. మెడికల్ కాలేజీల పేరుతో రూ.6000 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులు, నాబార్డు ఋణం దోచేశాడు జగన్. ఇంతా చేసిన జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని తానేదో ఉద్ధరించినట్టు సొంత విష పత్రికలో పొగడ్తలు కురిపించుకుంటూ, తాను చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం చేస్తున్నట్టు నిత్యం అబద్దాలు పత్రిక సాక్షిలో విష ప్రచారం చేయడం సిగ్గు చేటు!

- సౌజన్య బొర్రా,
అనలిస్టు

# ఐదేళ్ల విధ్వంసంతో అంధకారంలోకి రాష్ట్రం

- జగన్ అసమర్ధ పాలనతో రాజధాని లేకుండా పోయింది
- సీఎం చంద్రబాబు విజన్‌తో కోలుకుంటున్న రాష్ట్రం
- భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మాచర్ల (చైతన్యరథం): ఒక్క అవకాశం అంటూ వచ్చి... ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలోకి నెట్టేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ పల్నాడు జిల్లా పరిధిలోని మాచర్ల నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం నాడు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని కారంపూడి, చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి., అక్కడి ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో విలువైనదని... ఒక్క ఓటు కూడా వృథా కాకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నేతలకు దిశా నిర్దేశం చేశారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థులకే వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. జగన్ విధ్వంస పాలన నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం భావితరాల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం చేపట్టిందని వివరించారు.

### ప్రజలపై రెట్టింపు భారం

ఎన్నికల ప్రచారం అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయిల అప్పులతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టేశారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ నేతలు అక్రమంగా కోట్ల రూపాయిల ప్రజా ధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. అదే సమయంలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం రెట్టింపయ్యిందన్నారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేశారని విమర్శించారు. జగన్ అసమర్థ పాలన కారణంగా రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం నిర్మాణం వ్యయం కూడా రెట్టింపు అయిందని మంత్రి తెలిపారు. పోలవరంలో ప్రస్తుతం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి వెయ్యి కోట్ల రూపాయిలు ఖర్చు అవుతుందని, ఇది గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఒక నిదర్శనం మాత్రమేనని పేర్కొన్నారు. అన్ని వ్యవస్థలనూ జగన్, ఆయన ముఠా భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. నింగి నుంచి నేల వరకు అన్నట్లు... ఇసుక, మట్టి, గనులు, తీర ప్రాంతాలు, ప్రకృతి వనరులనూ ఐదేళ్లు అడ్డగోలుగా దోచేశారని ఆయన మండిపడ్డారు. ప్రజలు అధికారం ఇస్తే... రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. ఇంత చేసినా... ఇంకా జగన్ దుర్మార్గపు ఆలోచనలతో అబద్ధాలు చెబుతున్నారని, ప్రజలందరూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు.

### వైసీపీ ప్రభుత్వంలో నెలవారీ జీతాలూ గగనమే..

గడిచిన ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఎప్పుడూ సక్రమంగా ఇవ్వలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు, లక్షలాది మందికి పెన్షన్లను.. ప్రతి నెలా ఒకటో తారీఖున జమ చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్లకు మరమతులు చేశామని వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణాలను పునఃప్రారంభించామని మంత్రి గొట్టిపాటి వివరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసమయ్యాని చెప్పారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుదని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కుకు సీఎం చంద్రబాబు చొరవతోనే కేంద్రం రూ.11 వేల కోట్లు కేటాయించిందన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనతో రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా... ప్రజా సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేసి వారిని గెలిపించాలని కోరారు. కృష్ణా, గుంటూరు జిల్లాల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## తక్కువ సమయంలోనే ఎక్కువ ధాన్యం కొనుగోలు - రైస్ మిల్లర్లతో సమావేశంలో మంత్రి నాదెండ్ల



అమరావతి (చైతన్యరథం): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతర పర్యవేక్షణలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడలోని సివిల్ సప్లయిస్ భవనంలో మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రైస్ మిల్లర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం తక్కువ సమయంలోనే అధిక ధాన్యం కొనుగోలు చేసిందన్నారు.

భవిష్యత్తులో మరింత వేగంగా, పారదర్శకంగా కొనుగోలు కొనసాగిస్తామని తెలిపారు. 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. 7, 522 కోట్ల రూపాయలు విడుదల చేసి 24 గంటల్లోనే 7,508 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. టెక్నాలజీ వాడకంతో తొలిసారిగా వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరిపామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు అర్థం చేసుకోవడానికే ఈ సమావేశం ఏర్పాటు చేసామని మంత్రి నాదెండ్ల తెలిపారు.

మిడ్ డే మీల్స్, వెల్ఫేర్ హాస్టళ్లకు సన్న బియ్యం అందించాలన్న ప్రభుత్వం నిర్ణయం పట్ల సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ, రాష్ట్రంలోని రైస్ మిల్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



### ప్రైవేటు గోడౌన్‌ల వద్ద ఏఐ కెమెరాలు

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, భద్రత, నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించటమే లక్ష్యంగా ప్రైవేటు గోడౌన్ నిర్వాహకులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రైవేటు గోడౌన్లలో ఉన్న సరుకు నిల్వ, భద్రతను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించేందుకు ప్రతి గోడౌన్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రవాణా ఖర్చులను తగ్గించేందుకు రైల్వే లైన్ సమీపంలోని గోడౌన్‌లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సాహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, ఎండి మనాజీర్ జిలానీ, ప్రైవేటు గోడౌన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఏపీలో పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వీరంతా మూడేళ్లపాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు.

- *ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం - జీపీ రాజశేఖర్*
- *రాయలసీమ వర్సిటీ - వెంకట బసవరావు*
- *అనంతపురం జేఎన్టీయూ - హెచ్.సుదర్శనరావు*
- *తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీ - వి.ఉమ*
- *మచిలీపట్నం కృష్ణా వర్సిటీ - కె. రాంజీ*
- *ఆదికవి నన్నయ వర్సిటీ, రాజమండ్రి - ప్రసన్న శ్రీ*
- *విక్రమ సింహపురి వర్సిటీ, నెల్లూరు- అల్లం శ్రీనివాసరావు*
- *యోగి వేమన వర్సిటీ, కడప - ఫణీతి ప్రకాష్ బాబు*
- *జేఎన్‌టీయూ, కాకినాడ - సీఎస్ఆర్‌కే ప్రసాద్*

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపు కోసం

## - విజయవాడ సెంట్రల్‌లో విస్తృత ప్రచారం



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపు కోసం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకుడు దేవతోటి నాగరాజు మంగళవారం నియోజకర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలువురిని కలిసి ఆలపాటిని ఆఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పరుగులు తీస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రామకృష్ణ, దాసరి కనకారావు, ఇన్‌ఛార్జి కస్తూరి, పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆళ్ల తారక రామారావు, చలమాశెట్టి శ్రీనివాసరావు, నేతలు బాబు ప్రసాదు, బోలో సుందర్ రావు, ప్రసాద్, గంటా కృష్ణ మోహన్, షేక్, గౌస్య, సొంటి ఈశ్వరి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రిలో 9మంది సస్పెన్షన్

- మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు.. కదిలిన అధికార యంత్రాంగం
- విధుల్లో నిర్లక్ష్యం.. ఐదుగురు వైద్యులు, నలుగురు సిబ్బందిపై చర్యలు



విజయవాడ (చైతన్యరథం): కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలతో రాజమహేంద్రవరం నగరంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించి న సిబ్బందిపై ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ చర్యలు చేపట్టారు. కొందరు వైద్యు లు, సిబ్బంది విధులు నిర్వహించ కుండా సంతకాలు చేసి వెళ్లిపోవడాన్ని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆకస్మిక తనిఖీ సమయంలో గుర్తించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహ రించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను మంత్రి ఆదేశించారు. దీంతో మంగళవారం ఐదుగురు వైద్యులు, నలుగురు కార్యాలయ సిబ్బందిని సస్పెండ్ చేశారు. మంత్రి సుభాష్ సోమవారం ఆసు పత్రిని తనిఖీ చేసిన సమయంలో ఇన్చార్జి సూపరింటెండెంట్ తోపాటు మరో ముగ్గురు డ్యూటీ డాక్టర్లు విధుల్లో లేరు. వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రి నుంచే ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి అక్కడి పరిస్థితిని వివరించారు.

ఆసుపత్రి వైద్యులు కొందరు విధులకు డుమ్మాకొట్టి ప్రైవేటు ప్రాక్టీసులు చేసుకుంటు న్నారనే ఫిర్యాదులు వస్తుండటంతో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇక్కడి వైద్య సేవల తీరుపై నవంబరులో కార్మిక సంఘాల నాయకులు, ఈఎస్ఐ చందాదారులు ఆందోళన చేసిన ప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈఎస్ఐ బీమా చందాదారులు, వారి కుటుంబ సభ్యు లకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందు కు కట్టుబడి ఉందని, రోగుల సంరక్షణలో ఏదైనా నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణా రాహి త్యాన్ని సహించబోమని ఈ సందర్భంగా బీమా వైద్య సేవల డైరెక్టర్లు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం వైద్యులు, సిబ్బందిపై విధి నిర్వహణ విషయంలో విచారణ జరుగుతోందని, సమగ్ర నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు కుంభమేళాలు దోహదం

- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు కుంభమేళాలు పునాదులని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, కోట్లాదిమంది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. మంగళవారం ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద భర్త సి.వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్‌తో కలిసి మంత్రి సవిత పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా గంగానదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పూలు సమర్పించి హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. 'అమృత ఘడియల్లో పవిత్ర నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. కుంభమేళాలు భారతీయ ఆధ్యాత్మికతకు, సంస్కృతీ సంప్రదాయాలకు పునాదులు వంటివి. ముఖ్యంగా ధర్మంపై విశ్వాసం పెంపుదలకు, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు మార్గం చూపుతాయని కోట్లాదిమంది నమ్మకం' అని ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# ఏపీకి మరిన్ని పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులు

- ప్రతిపాదనలతో వస్తే ఆమోదం
- మంత్రి దుర్గేష్ వినతికి కేంద్ర మంత్రి షెకావత్ సానుకూల స్పందన



న్యూఢిల్లీ (చైతన్యరథం): కొత్త ఆర్థిక సంవత్సరంలో ఏపీకి మరిన్ని పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులను కేటాయించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం విజయవాడ నుండి ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సాయంత్రం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు శాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు స్వయంగా కేంద్ర మంత్రి షెకావత్‌కు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏపీకి సంబంధించిన పలు పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని మంత్రి దుర్గేష్ కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. నూతన ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని వస్తే కొత్త ఆర్థిక సంవత్సరంలో మరిన్ని ప్రాజెక్టులకు ఆమోదం తెలిపేందుకు సంసిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి షెకావత్ తెలిపినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలో దేశంలో ఏర్పాటు చేయనున్న బుద్దిస్ట్ సర్క్యూట్ లో భాగంగా ఏపీకి ఒక సర్క్యూట్ కేటాయిస్తామని తెలిపారన్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సెంటర్ ఏపీలో ఏర్పాటు చేయమని మంత్రి దుర్గేష్ అడగగా అందుకు కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందించారన్నారు. ఏపీలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చర్ రిలేషన్స్, లలిత కళా అకాడమీ ఏర్పాటు, జీవీఆర్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజీలో కళాక్షేత్ర ఆడిటోరియం, సాహిత్య అకాడమీ రీజినల్ సెంటర్ ఏర్పాటు అంశాలను మంత్రి దుర్గేష్ ప్రస్తావించగా సానుకూలంగా స్పందించారన్నారు.

అదే విధంగా శ్రీశైలం మెగా టూరిజం హబ్, సూర్యలంక బీచ్, మచిలీపట్నం, నెల్లూరు మైపాడ్ బీచ్‌లు అభివృద్ధి, మంగళగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, శ్రీకాకుళంలోని అరసవిల్లి దేవాలయం, నెల్లూరులోని వేదగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరాలయాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను కేంద్రమంత్రికి వివరించారు. అరకు లో నేషనల్ అడ్వెంచర్ అకాడమీ, గుంటూరులో ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్, అమరావతిలో సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్, తిరుపతి ఐఐటీలో టూరిజం స్టార్టప్స్ కోసం ఇంక్యుబేషన్ సెంటర్ తదితర అంశాలను వెల్లడించగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.త్వరలోనే ఏపీకి పర్యాటక ప్రాజెక్టులు కేటాయించి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పర్యాటకాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మంచి విజన్ ఉన్న నేతలుగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అభివర్ణించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

***నేడు ఎస్ఏటీటీఈ-2025లో పాల్గొననున్న మంత్రి***

రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా న్యూఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి దుర్గేష్ మంగళవారం బిజిబిజీగా గడిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగే సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్-2025 ప్రారంభోత్సవంలో పాల్గొననున్న మంత్రి దుర్గేష్ రాష్ట్ర పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎస్ఏటీటీఈ-2025 వేదికగా వివరించనున్నారు. అంతేగాక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా 28 రాష్ట్రాలు, 50 దేశాల నుంచి వచ్చే ప్రతినిధుల సమక్షంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పర్యాటక రంగానికి కల్పించిన పరిశ్రమ హోదా, నూతన టూరిజం పాలసీ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి అనుకూలమైన పరిస్థితులు, అవకాశాలు తదితర వివరాలను వివరించనున్నారు.

దుర్మార్గుడు వంశీ పరామర్శకు వెళ్లి

# కులాల గురించి మాట్లాడటమేమిటి?

- జగన్‌రెడ్డిపై సోమిరెడ్డి ఫైర్



అమరావతి (చైతన్యరథం): ఒక దుర్మార్గుడ్ని పరామర్శించడానికి జైలుకువెళ్లిన జగన్మోహన్ రెడ్డి కులాల గురించి మాట్లాడటం ఏమిటని అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మాటలను అతను సొంత పార్టీ వారు కూడా సమర్థించడం లేదన్నారు. మనిషి అనే వాడు చేయని దుర్మార్గాలు చేసిన వంశీ జైలుకు వెళితే జగన్ రెడ్డి సిగ్గు లేకుండా వెళ్లి ఆయన్ని పరామర్శించాడు. పైపైప్పు జైలు దగ్గర వార్నింగ్‌లు ఇచ్చాడు. జగన్ తల్లిని, చెల్లి పుట్టుకపై విమర్శలు చేసిన వర్రా రవీంద్ర రెడ్డి కూడా జైల్లో ఉన్నాడు. వెళ్లి అతడిని కూడా పరామర్శిస్తావా అని జగన్‌ను సోమిరెడ్డి ప్రశ్నించారు. సమాజంలో ఎంతోమంది నాయకుల్ని, ముఖ్యమంత్రులను చూసాం.. జగన్ లాంటి దుర్మార్గపు ఆలోచనలు ఉన్న వ్యక్తిని మాత్రం చూడలేదని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

# పోలీసుల టోపీలపై సింహం గుర్తులుంటాయని ఇప్పటికైనా తెలుసుకున్నారు.. అభినందనలు

- జగన్‌కు మంత్రి సత్యకుమార్ చురకలు



అమరావతి (చైతన్యరథం): పోలీసుల టోపీలపై సింహం గుర్తులు ఉంటాయని వైఎస్ జగన్ ఇప్పటికైనా తెలుసుకోవటం సంతోషకరమని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చురకలు అంటించారు. ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సొంత సైన్యంలా వాడుకొని, రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి నిస్సిగ్గుగా వారిని ఉపయోగించి, ఇప్పుడు పోలీసుల టోపీలపై సింహం బొమ్మలు ఉంటాయని, వాటిని గౌరవించాలని జగన్ రెడ్డి పోలీసులకు హితవు పలకడం విడ్డూరంగా ఉందని ఎక్స్‌లో మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. తన గతాన్ని మరచిపోయి సూక్తులు వల్లిస్తున్న జగన్ రెడ్డి మానసిక స్థితి ఆందోళన కల్గిస్తోంది.. దాడులను సమర్థించే విధంగా మాట్లాడటం జగన్ నేర ప్రవృత్తికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోకపోతే నేరస్తులకు ఆపద్బాంధవుడుగా జగన్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన



తిరుపతి (చైతన్యరథం): తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీలోని ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఇండోర్ స్టేడియంతోపాటు ఆడిటోరియంలోని ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు మంగళవారం పరిశీలించారు.

ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కలెక్టర్‌కు శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఉమా, రిజిస్ట్రార్ ఎన్.రజనీ, పీఈడీ ఎస్.సరోజినీ, డీఎస్డీఓ సయ్యద్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్... పేడాడ... నోరు అదుపులో పెట్టుకో



టెక్కలి (చైతన్యరథం): వైసీపీ నేత పేడాడ తిలక్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును విమర్శించే హక్కు లేదని నియోజకవర్గ నందిగామ మండల టీడీపీ అధ్యక్షులు పినకాన అజయ్ వ్యాఖ్యానించారు. మంగళవారం టెక్కలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... వైసీపీ వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్టు చేశారని పేడాడ తిలక్ మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వంలో సాధారణ టీడీపీ కార్యకర్తలను సైతం ఇబ్బందులకు గురిచేసినప్పుడు నువ్వు ఎక్కడకు పోయావు అని నిలదీశారు. శ్రీకాకుళం జిల్లాలో అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు కుటుంబం చరిత్ర గురించి నీకు తెలుసా? 7వ తరగతి 7 సార్లు తప్పిన నీకేమి తెలుస్తుందిలే. జిల్లాలో కింజరాపు కుటుంబంపై అవినీతి ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకోడానికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. నియోజకవర్గంలో కక్ష సాధింపు చర్యలు పాల్పడితే మొదట ఈ నియోజకవర్గంలో అత్యంత అవినీతిపరులు, భూ కబ్జా చేసిన వ్యక్తి, చెరువుల ఆక్రమించే వ్యక్తి, బంజరు భూములు ఆక్రమించే వ్యక్తిగా పేడాడ తిలక్ పేరు మారుమ్రోగిపోతుందన్నారు. జిల్లాలో అచ్చెన్నాయుడు చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేయడం తప్పా... గత ఐదేళ్లలో నువ్వు ఏమైనా సాధించావా? అని నిలదీశారు. అవినీతి అక్రమాలతో పేడాడ తిలక్ చేయని అరాచకం లేదని అలాంటి వ్యక్తి టీడీపీ నాయకులపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటున్నారు. రౌడీలు, గుండాలను సమర్థించే వైసీపీ నాయకులకు కాలం చెల్లిందని, రాబోయే రోజుల్లో తప్పు చేసిన ప్రతిఒక్కరికి తగిన శిక్షపడటం ఖాయమన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇప్పటికే ప్రజల చేతుల్లో రెండుసార్లు చెప్పు దెబ్బలు తిన్న పేడాడ మరోసారి లేనిపోని విమర్శలు చేస్తే మరోసారి చెప్పు దెబ్బలు తినే రోజులు దగ్గరలోనే ఉంది... ఖబడ్దార్... తిలక్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్, పోలాకి చంద్రశేఖర్, దల్లి ప్రసాద్ రెడ్డి, ముదిలి సింహాచలం, కరుకోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్... పేడాడ... నోరు అదుపులో పెట్టుకో



అరసవల్లి (చైతన్యరథం): ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించాలని, ఆర్అండ్‌ఆర్ కాలనీల్లో విద్యుత్ దీపాలు, సిమెంట్ రోడ్లు మంజూరు చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ కలెక్టర్‌ను కోరారు. ఈమేరకు కలెక్టర్ కార్యా లయంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మెళియాపుట్టి మండలంలోని మారేడు కోటలో కిడ్నీబాధితులు పెరుగుతుండ దంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు. వేసవి సమీపిస్తుండడంతో ప్రజలకు మంచినీటికి ఇబ్బందిలేకుండా చర్య తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## వంశధార కాలువ ఆధునికీకరణ చేపట్టండి



నరసన్నపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు గాను వంశధార కాలువను ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. ఈ మేరకు శ్రీకాకుళంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. జలుమూరు మండలం కరకవలస నుంచి పోలాకి మండలం డోల వరకు కరకట్టలు, వంశధార ఆధునికీకరణ పనులు పూర్తయితే 80శాతం సాగునీరు నాలుగు మండలాలకు ఉపయోగ పడుతుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల డీపీఎన్ రోడ్డుకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ రామ్మోహన్‌నాయుడును ఎమ్మెల్యే టీడీపీ నేతలతో కలిసి అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల వసతిగృహం సందర్శించిన న్యాయమూర్తి

విజయనగరం (చైతన్యరథం): విజయనగరం జిల్లా కేంద్రంలోని మహారాణిపేట బీసీ బాలురు వసతిగృహం, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని ఆయన సూచించారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులను జాగ్రత్తగా కంటికి రెప్పలా చూసుకోవాలని కోరారు. ఇందులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి టీవీ రాజేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పెంటోజీరావు, తదితరులు పాల్గొన్నారు.



## బెలగాం రైల్వే స్టేషన్‌ను సందర్శించిన జీఎం పరమేశ్వర

పార్వతీపురం (చైతన్యరథం): రైల్వే జీఎం పరమేశ్వర పంక్వార్ పార్వతీపురంలోని బెలగాం రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ మేరకు అక్కడకు చేరు కున్న ఎమ్మెల్యే బోనెల





విజయచంద్ర.. ఈ ప్రాంత రైల్వే సమస్యలను ఆయనకు వివరించారు. తిరుపతి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ పార్వ తీపురం నుంచి రైలు వేయాలన్నారు. స్థానిక రైల్వేగేటు వద్ద సుమారు 18 గ్రామాల ప్రజలు గేటు వేసేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్పో ట్రైన్ టైమింగ్స్ మార్చాలని కోరారు. బెలగాం రైల్వేస్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా మార్చాలని ఎమ్మెల్యే కోరారు. నర్సిపురం రైల్వే హాల్ట్ వద్ద రైళ్లు నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. దీని పై జీఎం స్పందించి.. పార్వతీపురం రైల్వేస్టేషన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. కూటమి నాయకులు ఉన్నారు. పార్వతీపురం వచ్చిన రైల్వే జీఎం పరమేశ్వ పంక్వార్‌ను సీపీఎం నాయకుడు కొల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కలిసి, పలు రైల్వే సమస్యలపై వినతిపత్రాలను సమర్పించా రు. రిజర్వేషన్ల బుకింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. విశాఖపట్నం, రాయగడ మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్లు గుమడ రైల్వేస్టేషన్‌లో ఒకటో ప్లాట్‌ఫారానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## బర్డ్‌ఫ్లూ కారణంగా ఒకేరోజు 2 వేల కోళ్లు మృతి...

గొల్లప్రోలు మండలం చెందుర్తిలో కోళ్లు మరణిస్తూనే ఉన్నాయి. గత సోమవారం ఒక్కరోజే మరో రెండు వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఇప్పటివరకూ ఈ ఒక్క ఫారంలోనే 4,500 కోళ్లు మరణించాయి. ఇవి బర్డ్‌ఫ్లూ కారణంగానే చనిపోయినట్టు భావిస్తున్నారు. చెందుర్తిలోని పుష్కర కాలువ గట్లపై ఉన్న బోనబోయిన కృష్ణకు చెందిన కోళ్ల ఫారంలో ఐబీ కంపెనీకి చెందిన 8 వేల కోళ్లను బ్యాచ్‌లుగా పెంచుతున్నారు. ఇందులో 1500 కోళ్లు శని, ఆదివారాల్లో చనిపోగా, సోమవారం ఒక్కరోజే 2వేల కోళ్లు మరణించాయి. అంతకుముందు మరో వెయ్యి కోళ్లు మృత్యువాతపడ్డాయి. భారీ స్థాయిలో కోళ్లు చనిపోతుండడంతో ఇవి బర్డ్‌ఫ్లూ కారణంగానే చనిపోతున్నట్టు భావిస్తున్నారు. ఇప్పటికే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో బర్డ్‌ఫ్లూ కారణంగా వేల సంఖ్యలో కోళ్లు మరణించాయి. ఇదే రీతిలో ఇక్కడ మరణాలు సంభవిస్తున్నా ఇప్పటివరకూ అధి కారులు మాత్రం ధ్రువీకరించడం లేదు. కాగా చెందుర్తి కోళ్లఫారంను జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రకాశరావు సోమవారం పరిశీలించారు. కోళ్ల మరణాలకు గల కారణాలపై ఆరా తీశారు. అసాధారణ



వ్యాధి కారణంగా కోళ్లు చనిపోతున్నాయని, ఇవి ఇతర కోళ్లకు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన బయో సెక్యూరిటీ చర్యల గురించి వివరించినట్టు జేడీ తెలిపారు. చనిపోయిన కోళ్లను ప్రజాసంచారానికి దూరంగా గొయ్యి తీసి సున్నం, బ్లీచింగ్ వేసి పూడ్చి పెట్టాలని ఆదేశించినట్టు చెప్పారు. ఈ మరణాల గురించి ఎటువంటి భయాందోళనలు చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఉడికించిన మాంసం, కోడిగుడ్లు తినవచ్చని, వాటివల్ల ఎలాంటి అనారోగ్యం కలుగదని తెలిపారు. ఆయన వెంట గొల్లప్రోలు ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఏడీ డాక్టర్ శ్రీని వాసరావు, పశువైద్యాధికారి డాక్టర్ హిమజ తదితరులు ఉన్నారు. చనిపోయిన కోళ్ల నుంచి కాకినాడ ఏడీడీ ఎల్ ల్యాబ్ అధికారులు శాంపిల్స్ సేకరించారు. వీటిని భోపాల్‌కు పరీక్షల నిమిత్తం ఒక పశువైద్యాధికారితో పంపుతున్నట్టు పశుసంవర్ధకశాఖ అధికారులు తెలిపారు. అక్కడ నుంచి నివేదిక కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి వస్తుందని చెప్పారు. ఆ తర్వాతే అసలు వ్యాధి నిర్ధారణ అవుతుందని స్పష్టంచేశారు.

## పేరాబత్తుల రాజశేఖరంకు పట్టభద్రులంతా మద్దతు ప్రకటించాలి

తాళ్లపూడి (చైతన్యరథం): పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ పట్టభద్రులంతా మద్దతు ప్రకటించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురం, బల్లిపాడు, పెద్దేవం, మలకపల్లి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సచివాలయ, పాఠశాలలు, కళాశాలల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పరమేశ్వరావు, మాజీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచి కాకర్ల శ్రీనివాసు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతోనే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు సాధించడం ఖాయమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ పరిధిలోని 41వ డివిజన్లో పరిశీలకులు బత్తుల తాతబాబు, బోళ్ల వెంకట కృష్ణ ప్రసాద్‌లతో కలిసి విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల నివాసాలకు వెళ్లి కూటమి అభ్యర్థితో రూపొందించిన కరపత్రాన్ని పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే తమకు న్యాయం జరుగుతుందని పట్టభద్రులు ఆలోచన చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, దినేష్, బుడ్డిగ రవి, స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు ఉన్నారు.

## పట్టభద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్

- కాకినాడ రమణయ్య పేటలో విస్తృత ప్రచారం చేపట్టిన "పిల్లి"



రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు.

కాకినాడ (చైతన్యరథం): పట్టభద్రులంతా తమ ప్రాధాన్యత ఓటుతో మద్దతుగా నిలిచి గెలిపించాలని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. రమణయ్య పేటలోని గైగోలు పాడు, మురళీధర్ కాలని, బాపన్న దొరకాలని, దండుపుంత, ఏపీఐఐసి కాలనీ, ఎఫ్‌సిఐ కాలని, ఏపీఎస్పీ,ఈశ్వర్ నగర్, రాయుడుపాలెం తదితర ప్రాంతాలలో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, విశాఖ సౌత్ ఇన్చార్జి, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ సీతం రాజ్ సుధాకర్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ శ్రేణులతో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుద్యోగ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి రాజశేఖర్ అని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలు కాపాడుతారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు.

## రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించండి : బొడ్డు వెంకటరమణచౌదరి



రాజానగరం (చైతన్యరథం) : ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణచౌదరి ఓటర్లను కోరారు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రుడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదట ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ఎం.వి.వి ప్రసాద్, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు కొత్తపల్లి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరకు మొదటి ప్రాధాన్యత ఓటేయండి



ముమ్మిడివరం (చైతన్యరథం): కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నేతలు ముమ్మిడివరంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. పలు విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ బ్రోచర్ అందించి తమ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాడి నరసింహారావు, చెల్లిఅశోక్, దొమ్మేటి రమణ కుమార్, నిమ్మకాయల విస్సు, బొక్కా రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, రెడ్డి శ్రీను, జగతా గోవిందరావు, గోదాసి గణేష్, కాశీ లాజర్, పాయసం చిన్నిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాకి తొలి ప్రాధాన్యత ఓటు వేయండి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): పట్టభద్రుల, ఆలోచనలకు అనుగుణంగా, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో ఉన్న అనుబంధంతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ పట్టభద్రులకు మంచి చేస్తారని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. ఆలపాటికి మద్దతుగా మంగళవారం విజయవాడ రూరల్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్‌లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు కరపత్రాన్ని అందచేసి ఆలపాటి రాజాకి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకె వేయాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు సారథ్యంలో మెగా డీఎస్సీ, ప్రైవేటు పెట్టుబడులు తెచ్చి ఉద్యోగాలను కల్పించడంలోనూ కూటమి ప్రభుత్వం దూసుకెళుతోందన్నారు. ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగ యువత, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృషి చేస్తారని చెప్పారు. ఆలపాటి రాజా మంచి వ్యక్తిత్వం కలిగిన నేత అని మాజీమంత్రిగా ఆయన ఎన్నో విశిష్ట సేవలను అందించారన్నారు. భవిష్యత్తులో 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు పెట్టిన రూ.519 కోట్ల జీపీయఫ్ బకాయిలు విడుదల చేసిందన్నారు. విద్యారంగంలో అల్లకల్లోలం సృష్టించిన జీఓ-117 రద్దు చేశారన్నారు. ఉపాధ్యాయులపై యాప్ భారాన్ని తగ్గించారని అన్నారు. 3,500 ఖాళీల అధ్యాపక, అధ్యాపకేతర పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆలపాటి గెలుపు లాంఛనమే అయినప్పటికీ భారీ మెజార్టీ కోసం కూటమి నేతలంతా పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, దొంతు చిన్నా, సాయి కళ్యాణి, సర్నాల బాలాజీ, నెక్కంటి శ్రీదేవి, దాసరి మహేష్, దాసరి సాయి, ఎన్ రామకృష్ణ, ఎన్ సుభాషిణి, విజ్జి రామారావు, టింకు, కోనేరు సుబ్బారావు, సిహెచ్ సుధీర్, దుర్గా ప్రసాద్, శ్వేత, సుధా పాల్గొన్నారు.

## పాలకొల్లులో ఎన్డీయే కూటమి నేతల ఎన్నికల ప్రచారం



మంగళవారం ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గ యలమంచిలి మండలం కే.ఎస్. పాలెం, యలమంచిలి మండలం ఇలకపర్రు గ్రామం, యలమంచిలి మండలం లక్ష్మీపాలెం గ్రామం నందు ఎన్డీయే కూటమి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్ర ఓటర్లను నేరుగా ఇంటింటికి వెళ్లి కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఎన్డీయే కూటమి పాలనతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ఏడు నెలల పాలనను చూసి ఓటేయాని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మరియు పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అబ్బుర్ నూకానమ్మ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నూకానమ్మ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మాంటిసోరి, టౌన్ హై స్కూల్ ఏడు విద్యాసంస్థలకు మరియు మూడు విద్యాసంస్థలకు ఒకచోట, ఐదు వార్డు ఇన్‌ఛార్జులకు తెలుగుదేశం పార్టీ ప్రజా వేదికలో మరియు అక్కినేని నాగేశ్వరరావు కాలేజీలో 150 మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా పట్టభద్రులకు ఆలపాటి రాజా గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ... ప్రచార కరపత్రాలను అందచేశారు. ఆలపాటి రాజా లాంటి మంచి వ్యక్తి శాసనమండలిలోకి అడుగుపెడితే... పెద్దల సభకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. ప్రధానంగా గుడివాడ అభివృద్ధికి ఆయన సహకారం ఉంటుందన్నారు. ప్రజల మంచి కోసం పట్టభద్రులందరూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము నూకానమ్మ విజ్ఞప్తి చేశారు.

## రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి




కొయ్యలగూడెం (చైతన్యరథం): కొయ్యలగూడెం మండలం అచ్యుతాపురం, పొంగుటూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ చెన్నకేశవులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్య ఆవశ్యకతను వివరించారు. ఈ సంఖ్య ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని వివరించారు. రైతులు తమ వివరాలను ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ లో నమోదు చేసుకోవడం ద్వారా రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్యను పొందాలని సూచించారు. క్షేత్ర పరిశీలనలో భాగంగా మొక్కజొన్న, పొగాకు పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పైరును కత్తెర పురుగు పట్టినట్టు గుర్తించి నివారణ చర్యలను సూచించారు.

## టెంపుల్ టూరిజం అభివృద్ధికి అవకాశాలున్న ప్రాంతం కొండవీడు కోట : పుల్లారావు



కొండవీడు (చైతన్యరథం): టెంపుల్ టూరిజం అభివృద్ధికి అత్యధిక అవకాశాలున్న పర్యాటక ప్రదేశం కొండవీడు కోట అని, ముఖ్యమంత్రి చంద్రబాబుకి కూడా ఈ పర్యాటక ప్రదేశమంటే ఎంతో ఇష్టమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి కొండవీడు కోట ప్రాంతాన్ని పరిశీలించి, చేయాల్సిన అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా అక్కడ సినిమా చిత్రీకరణ చేస్తున్న నటుడు శివాజీని, చిత్ర బృందాన్ని మంత్రి గొట్టిపాటి, మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... కొండవీడు పర్యాటక ప్రదేశానికి వెళ్లే ఘాట్ రోడ్ నిర్మాణం గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే నిర్మించడం జరిగిందన్నారు. కొండవీడు అభివృద్ధితో ఈప్రాంత రూపురేఖలే మారిపోతాయన్నారు. ఈ ప్రదేశాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతోనే చంద్రబాబుగారు అప్పట్లోనే తిరుపతి ఘాట్ రోడ్డుకి ధీటుగా మంచి రోడ్డు నిర్మించారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోటపై ఉన్న చెరువుల్ని కూడా గతంలో సుందరీకరించామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కోటప్రాంతం నిర్జీవంగా తయారైందన్నారు. మా ప్రాంతానికి చెందిన నటుడు శివాజీ ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకొచ్చేలా ఇక్కడ సినిమా చిత్రీకరణ చేయడాన్ని అభినందిస్తున్నానన్నారు.

**కొండవీడు కోట అభివృద్ధిపై త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడతాం : మంత్రి గొట్టిపాటి**

కొండవీడు ప్రాంతంలో నటుడు శివాజీ సినిమా చిత్రీకరణ చేపట్టడం నిజంగా అభినందనీయమని, ఈ ప్రాంతంలో మరిన్ని షూటింగులు జరగాలని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశాభావం వ్యక్తంచేశారు. కొండవీడు కోట అభివృద్ధిపై త్వరలోనే పుల్లారావు, తాను ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. నటుడు శివాజీ రాష్ట్ర భవిష్యత్ కోసం గతంలో తనవంతు పాత్ర పోషించారని, వారు పార్టీకి అందించిన సేవల్ని గుర్తుంచుకుంటామని గొట్టిపాటి చెప్పారు.

**కొండవీడు ప్రాంత విశేషాలు దేశమంతా తెలియాలనే ఇక్కడ చిత్రీకరణ చేస్తున్నాం : నటుడు శివాజీ**

కొండవీడు ప్రాంతం మా సొంతఊరికి చాలా దగ్గరగా ఉంటుందని, ఇక్కడ సినిమా చిత్రీకరణ చేయాలని గతంలో తనను ఎన్నోసార్లు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారని నటుడు శివాజీ తెలిపారు. రాష్ట్రంలో సినిమా చిత్రీకరణకు మంచి అవకాశాలున్నాయని, ఇలాంటి ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిపెడితే, ఏపీలో షూటింగ్‌లు ఊపందుకుంటాయని శివాజీ చెప్పారు.

## శ్రీరంగనీతుల సామెత గుర్తుకు తెస్తున్న జగన్ వ్యాఖ్యలు




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ జైలులో ఉన్న పిల్ల సైకోను పరామర్శించేందుకు మంగళవారం జైలుకు వచ్చిన వైసీపీ నేత జగన్మోహన్‌రెడ్డి జైలు బయట చేసిన వ్యాఖ్యలు శ్రీరంగనీతులు గుర్తుకు తెస్తున్నాయని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...“ ఇటువంటి అరాచక శక్తులను భుజాన వేసుకొని సౌమ్యుడు, మంచివాడు, అందగాడు అంటూ లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయిందంటూ జగన్ మాట్లాడటం చూస్తుంటే వింతగా ఉంది. నిన్ను నమ్ముకున్న పోలీస్ అధికారులు అంతా కూడా ఈ రోజు బట్టలు ఊడదీసుకుని జైళ్ళ చుట్టూ తిరుగుతున్నారు. నాయకులు ఊళ్ళు వదిలిపెట్టి వెళ్లారు. మంగళగిరి పార్టీ కార్యాలయంపైకి అరాచక శక్తులని పంపించి దాడి చేయించావు. ఒక బీసీ నాయకుడు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో పార్టీ ఆఫీసుపై దాడిచేసి కారులు తగలబెట్టించడమ కాకుండా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడి చేయించావు. సామాన్య ప్రజలపై నీ బ్లేడు బ్యాచ్ దాడులు ఇంకా మర్చిపోలేదు. ఎంతో మంది మహానుభావులు పుట్టిన కృష్ణా జిలాల్లో పులివెందుల రౌడియిజం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి, గుడివాడ గుట్కా కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేష్, రఘురాం, అవినాష్, అనిమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి వీళ్ళందరితో నువ్వు చేయించిన అకృత్యాలు, అన్యాయాలు, దుర్మార్గాలు కప్పిపుచ్చుకోవడానికి జగన్ డ్రామాలు ఆడుతున్నాడు. పార్టీ కార్యాలయాలపై దాడులు చేసిన ప్రతిఒక్కరు ఊచలు లెక్కపెట్టే సమయం దగ్గరలోనే ఉంది. ఎగిరెగిరిపడిన కొడాలి నాని, రోజా, అంబటి, పేర్ని లాంటి నేతలకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతాం. వివేకా హత్య కేసులోని దుర్మార్గాలన్ని బట్టబయలు అయ్యాయని, తల్లిని, చెల్లిని తీవ్రమైన పదజాలంతో సోషల్‌మీడియాలో ట్రోల్ చేసి వర్ర రవీందర్ రెడ్డి మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పావా? కుటుంబాన్ని మహిళలను కించపరుస్తూ వర్ర రవీంద్ర పెట్టిన పోస్టుల మీద నీ దగ్గర సమాధానం ఉందా? సీబీఐ, ఈడీ కేసుల్లో నువ్వు తప్పించుకోలేవు. కోర్టు మెట్లు ఎక్కాల్సిందే. ఎవరు తప్పు చేసినా చట్టం ముందు అందరూ శిక్షార్హులే. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నిన్ను నమ్మేందుకు సిద్ధంగా లేరని దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు.

## చేసిన పాపాలకు జైల్లో ప్రత్యేక సౌకర్యాలు కావాలంటే ఎలా వంశీ?



అమరావతి (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేరు మోసిన ఒక క్రిమినల్ రాజకీయ అవతారం ఎత్తితే తాను ఏ నేరం చేసిన తనకు ఏ చట్టాలు వర్తించవని ఇతరులకు మాత్రమే చట్టాలు రాజ్యాంగం వర్తిస్తుందనే విధంగా వ్యవహరించిన మాజీ శాసనసభ్యుడు పల్లభినేని వంశీ వ్యవహారం తేటతెల్లం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లభనేని వంశీ చేసిన పాపాలకు కోర్టు వంశీకి జ్యుడీషియల్ రిమాండ్ విధించి విజయవాడ జిల్లా జైలుకు తరలించగా జిల్లా జైల్లో తోటి ఖైదీల కన్నా తనకు ప్రత్యేక సదుపాయాలు కావాలనే నానా రభస చేయటం గర్హనీయమన్నారు. వైసీపీలో నాయకులు వారికి రాజ్యాంగం కానీ, చట్టాలు కానీ వర్తించవని ఇతరులకు మాత్రమే రాజ్యాంగం చట్టపరిదిలో ఉంటుందని వారు అనేక అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని ఆయన ఆరోపించారు. వైసీపీ నేత అనేక ఆర్థిక అక్రమాలకు పాల్పడి సంవత్సరాల తరబడి కోర్టు కూడా హాజరవ్వకుండా అనేక సాకులు చూపిస్తూ తనకు చట్టం నుంచి ప్రత్యేక రక్షణ కావాలని దానికి అనుగుణంగా తనపై ఉన్న కేసులకు మినహాయింపులనే అతను అనేక పిటిషన్ కోర్టులో వేస్తూ గత 12 సంవత్సరాల నుండి కోర్టుకు హాజరు కాకుండా హాజరు కాకుండా చట్టాల్లోని నుసుకులను అడ్డం పెట్టుకొని వ్యవస్థలను తప్పుదారి పట్టిస్తూ తిరుగుతున్నాడని అదే వేరే వారిపై అనే ప్రెస్ ముందు అడ్డగోల ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వంశీ నేర చరిత్ర ఎంత భయంకరంగా ఎంత ఉంటుందో అతని మీద ఉన్న డజన్ల కొద్ది కేసులు చెప్తున్నాయని ఆయన తెలిపారు.

## ఎం.ఎస్.ఎం.ఈ లోన్స్‌పై అవగాహన సదస్సు



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమైన ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త సాధన కోసం, ప్రజలందరితోపాటు ఎన్డీయే కూటమి కోసం అహర్నిశలు పని చేస్తున్న కార్యకర్తలు ఎం.ఎస్.ఎం.ఈ లోన్స్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్‌గా మారి ఆర్థికంగా బలోపేతం కావటమే లక్ష్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని ఎం.ఎస్.ఎం.ఈ లోన్స్ ప్రొగ్రామ్ కో–ఆర్డినేటర్ సంకే విశ్వనాథం అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్ పంజా సెంటర్ దగ్గర గణపతి రోడ్‌లోని ఖిద్మత్ ఘర్ కార్యాలయంలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాలపై ఎం.ఎస్.ఎం.ఈ లోన్స్‌పై ప్రజల్లో మరింతగా అవగాహన పెంచి వినియోగించుకునేందుకు టీడీపీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.ఎం.ఈ లోన్స్ ప్రొగ్రామ్ కో–ఆర్డినేటర్ సంకే విశ్వనాథం మాట్లాడుతూ... ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాలపై ప్రజలందరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రతి డివిజన్‌లో ఇలాంటి విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ... ఎం.ఎస్.ఎం.ఈ లోన్స్‌కి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో వివరించి చెప్పటంతో పాటు, ప్రజలు పారిశ్రామికవేత్తలుగా మారటానికి బ్యాంక్‌ల లోన్స్ విషయంలో పూర్తి సహాయ సహకారాలు ఎంపి కేశినేని శివనాథ్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రావూరి సత్యనారాయణ, డివిజన్ కార్యదర్శి మధు, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాల మాధవ, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, టీడీపీ నాయకులు ఇమ్రాన్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తలసీమియా బాధితులకు అండగా నిలుద్దాం

**● నారా భువనేశ్వరి చేపట్టిన బ్లడ్ క్యాంప్‌లను విజయవంతం చేద్దాం : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): తలసీమియా బాధితులను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, ఇందులో అందరం భాగస్వామౌలుదామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. తలసీమియా నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో తలసీమియా చిన్నారులకు, కుటుంబ సభ్యులందరికీ ఉచిత ఎచ్ఎల్ ఏ పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం గుంటూరులో తూర్పు నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం నారా భువనేశ్వరి చేపట్టిన కార్యక్రమం గొప్ప మార్పునకు శ్రీకారం చుడుతుందని తెలిపారు. తలసీమియాతో బాధపడే వారి గురించి ఎక్కువ మందికి అవగాహన లేదని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. తాను చదువుకునే రోజుల్లో మిత్రులతో కలిసి ప్రతి నెలా ఒకరు తలసీమియా బాధితుల కోసం రక్తదానం చేసేవారమని తెలిపారు. రక్తదానం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తలసీమియా బాధితుల కోసం ప్రతి నెల తమ ఆధ్వర్యంలో ఐదుగురు పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు, తలసీమియా బాధితులకు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన మరియు రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తలసీమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమ వంతు చేయూతగా నిలుస్తామని ఎమ్మెల్యే అన్నారు. రక్తదానం ద్వారా పిల్లలను కాపాడుకుంటే.. వారే రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో నిలుస్తారని పేర్కొన్నారు. తలసీమియాతో బాధపడుతున్న చిన్నారులను చూసి తల్లిదండ్రులు అధైర్య పడొద్దని, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నారా భువనేశ్వరి చేపట్టిన బ్లడ్ క్యాంప్ కార్యక్రమాలను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వ్యవస్థాపకులు శ్రీధర్, విజ్ఞాన్ డీన్ రుక్మిణి, కసుకుర్తి హనుమంతరావు, క్యాంపెల్లింగ్ షిప్ వ్యవస్థాపకులు షఫీ, చెట్టు కనకారావు, వెల్చూరి కిరణ్, రమేష్, పటాన్ నూరుల్లా, జనసేన డివిజన్ అధ్యక్షులు సుజాత పాల్గొన్నారు.

# అర్హులందరికీ పక్కా ఇళ్ళు



- పేదరిక నిర్మూలనలో సీఎం ఆశయ సాధనే లక్ష్యం
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): పేదరిక నిర్మూలనలో భాగంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యం అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు. మంగళవారం నియోజకవర్గ స్థాయిలో గృహ నిర్మాణ శాఖ దొరవారి సత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రివ్యూ సమావేశానికి విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి వారికి ప్రభుత్వ గృహం మంజూరు చేయాలని, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, అధికారులు అర్హులను గుర్తించి, పార్టీలకు అతీతంగా పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రతి పేదవాడికి పటిష్టమైన గృహ సముదాయం ఏర్పాటు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో 7 వేలు దరఖాస్తులు వచ్చి నట్లు హౌసింగ్ అధికారులు ఎమ్మెల్యేకి తెలిపారు. ప్రభుత్వం పేదవాడికి భారం తగ్గించేందుకు ఈ ఆర్థిక సంవత్సరం నుండి నాలుగు లక్షల రూపాయలు కాలనీకి నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇల్లు లేని వారికి కాలనీ మంజూరు చేస్తూ, ఇంటి స్థలం లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు, ఓజిలి, నాయుడుపేట, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,మండల తాసిల్దార్ శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, హౌసింగ్ డీఈ దసయ్య, దొరవారిసత్రం హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ కె మోహన్ వైస్ ఎంపీపీ గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయనిధి

- చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



వింజమూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని 8 మండలాలకు సంబంధించిన 16 మంది లబ్ధిదారులకు సుమారు 17 లక్షల 17 వేల 764 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో బాధితులకు, ఆయా మండలాలకు చెందిన నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వర్తించని, జబ్బులకు సంబంధించిన, వైద్య ఖర్చులను సీఎం సహాయనిధి ద్వారా అందజేస్తామన్నారు. బాధితులు ఎవరైనా నేరుగా కార్యాలయానికి వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బాధితులు మాట్లాడుతూ, వైద్యం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రాణం కాపాడుకున్న, ఆర్థికంగా చితికి పోకుండా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల మండల కన్వీనర్లు ముఖ్య నాయకులు బాధితులు కూటమి నాయకులు ఉన్నారు.

# "నక్ష" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): అధునాతన డ్రోన్ సాంకేతిక విధానం ద్వారా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న సర్వే ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేద్దామని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ - బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్ కార్యక్రమం అధికారిక ప్రారంభోత్సవాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. కమిషనర్ సూర్య తేజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం డ్రోన్ సర్వే పనితీరును సాంకేతిక విభాగం బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా "నక్ష" కార్యక్రమం అమలుతీరు, దాని ప్రయోజనాలను నిర్వాహకులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 152 పట్టణ స్థానిక సంస్థలలో ఏకకాలంలో "నక్ష" నగర సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నగర సర్వేను నెల రోజుల పాటు నిర్వహిస్తారని వివరించారు. కమిషనర్ సూర్య తేజ మాట్లాడుతూ నక్ష సర్వే ద్వారా పట్టణ భూమి రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసి జీఐఎస్ మ్యాపింగ్ చేస్తారని, నిర్మాణాత్మక, పారదర్శక డేటాను నిర్ధారిస్తారని తెలిపారు. విపత్తు నిర్వహణతో పాటు, పర్యావరణ ప్రణాళిక, స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం సర్వే ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. స్పష్టమైన, నవీకరించిన యాజమాన్య రికార్డుల ద్వారా భూ వివాదాలను తగ్గించడం, చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయడం, ఆస్తి హక్కులను మెరుగుపరచడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసులు, చట్టపరమైన డాక్యుమెంటేషన్, చారిత్రక భూమి డేటా విశ్లేషణలో సర్వే వివరాలు సహాయపడతాయని, వేగవంతమైన, సమర్థవంతమైన పట్టణ ప్రణాళిక సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఖచ్చితమైన భూమి డేటాను అందించడంతో పాటు, మెరుగైన జోనింగ్ నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నగర విస్తరణను కనీస జాప్యాలతో అనుమతిస్తుందని తెలిపారు. "నక్ష" సర్వే నిర్వహణ ద్వారా రవాణా ప్రణాళిక, గృహనిర్మాణ ప్రాజెక్టులు, స్థిరమైన పట్టణాభివృద్ధికి సహాయపడుతుందన్నారు. సమర్థవంతమైన విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఉపయుక్తంగా ఉంటుందని కమిషనర్ వెల్లడించారు. పట్టణ స్థానిక సంస్థల పన్ను ఆదాయ సేకరణను మెరుగుపరుస్తుందని, పన్ను ఎగవేతను తగ్గిస్తుందని వివరించారు. అదనపు కమిషనర్ నందన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్, కో ఆప్షన్ నెంబర్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, డీసీపీ పద్మజ, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డ్ ప్లానింగ్, రెగ్యులైజేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక క్షేత్రంగా భైరవకోన అభివృద్ధి

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వెల్లడి
- భక్తులకు సౌకర్యాల కల్పనలో రాజీపడొద్దు



భైరవకోన, (చైతన్యరథం): భైరవకోనను సుక్షేత్రంగా తయారు చేసుకుందామని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సీఎస్‌పురం మండలం భైరవకోనలో ఈఓ వంశీ కృష్ణ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సమన్వయంతో ఎన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. భైరవకోనలో 2 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పుణ్యక్షేత్రంతో పాటు పర్యాటక ప్రాంతంగా గుర్తింపు తీసుకువస్తానన్నారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు బృందాలుగా ఏర్పడి అన్ని వసతులు సమకూర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. భక్తుల నడక మార్గంలో రాళ్ళగుట్టలను తొలగించాలన్నారు. రోడ్డు మార్గంలో వాహనాల రాకపోకలకు జంగిల్ క్లియరెన్స్, మహిళా భక్తులకు ప్రత్యేక టాయిలెట్స్, బస్ పార్కింగ్, పొంగళ్ళు స్థావరాలు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని అధికారులు, దుకాణదారులను కూడా ఆదేశించారు. టెంకాయలు తీసుకువెళ్లేందుకు గుడ్డ సంచులు తెచ్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వాటర్ ఫాల్స్, దేవస్థానములో పూజలు చేశారు. సమావేశంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్, డీఎల్డీవో శ్రీనివాసరెడ్డి, ఆర్ అండ్ బీ, ఎలక్ట్రికల్, ఫారెస్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, రెవిన్యూ, మండల పరిషత్, ఇతర శాఖల అధికారులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభ్యున్నతికి కృషి

- ఎన్నికల హామీలు నెరవేర్చే ప్రయత్నం
- త్వరలోనే కార్యాచరణ ప్రారంభం
- కొత్త బోరు వేయించిన టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి నియోజక వర్గంలో మైనారిటీల సామాజిక ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ద్వారా వారి సంక్షేమం వేగవంతం చెయ్యడం కోసం రాయచోటి నియోజకవర్గం లో మైనార్టీ పరంగా ఉన్న పలు సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాత ఈద్గా దగ్గర నీటి సమస్య తీర్చడం కోసం ఏర్పాటు చేసిన బోర్ పాయింట్ దగ్గర కొబ్బరి కాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటిలో మైనారిటీల సంక్షేమం కోసం రాజీ లేకుండా కృషి చేస్తామన్నారు. ముస్లిం సోదరులు కొందరు రాయచోటిలో ప్రధానంగా ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకు రాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా షాదీఖానా ఏర్పాటు చేయాలని , మైనారిటీ మహిళల కోసం 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తేవాలని కోరగా త్వరలోనే కార్యాచరణ అమలు చేస్తామన్నారు. రాయచోటి మున్సిపాలిటీని అందరి సహకారంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం టీడీపీ నాయకులు, మైనారిటీ పెద్దలు, సోదరులు పాల్గొన్నారు.

**గాలివీడులో**



మంగళవారం గాలివీడు మండలం, చీమల చెరువుపల్లి, గ్రామంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు, ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇప్పటికే నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని అన్నారు. వచ్చే మూడు నెలలు వేసవి కారణంగా గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేకచర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# దళిత ద్రోహిని ఓదార్చడానికి జైలుకెళ్తావా జగన్ రెడ్డీ

## - వల్లభనేని వంశీతో మాజీ సీఎం ములాఖత్‌పై ఎంఎస్ రాజు ఫైర్

- **ఖూనీలు చేసే ముఠా నాయకుడు వంశీపై జగన్‌కు ఎందుకు అంత ప్రేమ?**
- **దళితుల జీవితాలతో చెలగాటమాడే వారికి అండగా నిలిచే జగన్ తీరు దుర్మార్గం**
- **కక్షసాధింపు చర్యలే చేస్తే కొడాలి నాని, పేర్ని నాని, జోగి, ద్వారంపూడి, రోజా బయట తిరిగేవారా?**
- **మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం సరికాదు**

మడకశిర : (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో కక్షసాధింపు చర్యలకు తావు లేదనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్‌రాజు అన్నారు. మడకశిరలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దళిత ద్రోహి, మహిళా వ్యతిరేకి, దోపిడీదారుడు, ఖూనీలు చేసే ముఠా నాయకుడు వల్లభనేని వంశీని జగన్మోహన్ రెడ్డి పరామర్శించడంపై ఎంఎస్‌రాజు నిప్పులు చెరిగారు. దళితులను వేధించిన వారిని, దళితులను చంపి డోర్ డెలివరీలు చేసిన వారిని, దళితులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిన వారినే జగన్మోహన్ రెడ్డి అత్యధికంగా ప్రేమిస్తాడని, దళితులంటే జగన్మోహన్ రెడ్డికి ఎప్పుడూ చిన్నచూపేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దమ్ముంటే జగన్ అసెంబ్లీకి రావాలి

చంద్రబాబు పాలనలో కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని, వంశీ అరెస్టు కూడా అందులో భాగమే అని తప్పుడు మాటలు మాట్లాడే జగన్మోహన్ రెడ్డికి నిజంగా దమ్ము ఉంటే, ధైర్యం ఉంటే ఈ విషయాలపై అసెంబ్లీలో చర్చించేందుకు రావాలి. వంశీ అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, హవాలా విషయాలు మొత్తం అసెంబ్లీలో నిరూపించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే రాజు సవాలు విసిరారు. కూలి కోసం ఖూనీలు చేయించే చరిత్ర ఉన్న వ్యక్తి వంశీ అన్నారు. హంతకుడిని ముఠా నాయకుడు వెళ్లి కలిసినట్లు వంశీతో జగన్ ములాఖత్ కనిపిస్తోందన్నారు. వంశీ చేయని నేరానికి, కక్షపూరిత రాజకీయంతో వంశీ ఎదుగుదలను చూసి చంద్రబాబు, లోకేష్ ఓర్చుకోలేక అరెస్టు చేయించారని అనడం జగన్



రెడ్డి నేర మనస్తత్వం, ఆలోచనా విధానానికి నిదర్శనం.

### దళితులను చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు ఎక్కడున్నారు

ఐపీఎస్ అధికారులు సునీల్ కుమార్, విజయ్ పాల్, సంజయ్‌లపై ప్రేమ ఒలకబోస్తున్న మేధావి తెలంగాణ మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ గత పాలనలో తనను ప్రస్తుత హోంమంత్రిని ఇబ్బందిపెట్టినప్పుడు ఎక్కడున్నాడని నిలదీశారు. ఒక్కసారి వెనక్కి తిరిగి ఆలోచించుకోవాలన్నారు. గత వైసీపీ పాలనలో ఐపీఎస్ అధికారులమనే విషయాన్ని కూడా మర్చిపోయి సునీల్ కుమార్, సంజయ్, విజయ్‌పాల్ జగన్మోహన్ రెడ్డికి ఊడిగం చేస్తూ దళితులను వేధించి, దళితులను డోర్ డెలివరీ చేయించిన సందర్భాలలో హంతకులకు, హంతకుల ముఠా నాయకుడు జగన్మోహన్ రెడ్డికి సహకరించిన సమయంలో ఈ ప్రవీణ్ కుమార్ ఎక్కడున్నాడన్నారు.

### దళితులను వేధించిన వారిపై జగన్‌కు ఎందుకంత ప్రేమ?

తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని తగులబెట్టిన విషయంలో అక్కడ పనిచేసే ఉద్యోగి, దళితుడు సత్యవర్ధన్ తనపై ఫిర్యాదు చేశాడని, అతనిని బెదిరించి ఆ కేసు లేకుండా చేసుకోవాలని వంశీ ప్రయత్నించాడన్నారు. సత్యవర్ధన్‌ను చంపేద్దామని ప్రయత్నం చేసిన వంశీపై జగన్మోహన్ రెడ్డికి ఎందుకు అంత ప్రేమ అని ప్రశ్నించారు. బాధితుడయిన దళితుడిపై ఎందుకు ప్రేమ లేదు? హవాలా డబ్బులను దేశం దాటించే వంశీ అంటేనే జగన్మోహన్ రెడ్డికి మహా ప్రేమ అని ఎద్దేవా చేశారు. ఇలాంటి వంశీని ఏమీ చేయకుండానే, అన్యాయంగా జైల్లో పెట్టారని జగన్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. సొంత బాబాయ్‌ని చంపిన వారినే వెనకేసుకొచ్చిన జగన్ హంతకులకే అండగా నిలబడతాడని మరోసారి నిరూపించాడన్నారు. లా అండ్ ఆర్డర్, పోలీసు వ్యవస్థ, చంద్రబాబు ప్రభుత్వం గురించి మాట్లాడే జగన్ సాక్షి పత్రిక, ఛానల్‌ను కాకుండా మనస్సాక్షిని అడగాలన్నారు. జీఓ-1 ను తెచ్చి చేసిన అరాచకం గుర్తు లేదా అని జగన్‌ను ప్రశ్నించారు. సప్త సముద్రాలు దాటినా తీసుకొచ్చి బట్టలు విప్పి కూర్చోబెడతా అనే జగన్ తన పాలనలో తప్పులు చేసిన అధికారులను మేం ఎందుకు వదలాలో చెప్పాలని నిలదీశారు. కూటమి సంయమనం పాటించాలనుకోక పోతే పరిస్థితి వేరుగా ఉండేదని ఎమ్మెస్ రాజు అన్నారు.

సీఎం చంద్రబాబు ఇంటిమీద దాడికి పాల్పడిన జోగి రమేష్‌ని ఈడ్చుకొచ్చి జైల్లో పడేసేవాళ్లమన్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును బట్టలూడదీసి, జైల్లో కట్ డ్రాయర్ మీద కూర్చోబెట్టేవాళ్లం. చంద్రబాబును ఉద్దేశించి అసెంబ్లీలో, అసెంబ్లీ బయట నోటికొచ్చినట్లు మాట్లాడిన ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని రోడ్డు మీద ఊరేగించేవాళ్లమన్నారు. రోజా లాంటి వాళ్లకు తగిన శాస్తి చేసేవాళ్లం. దళితుడిని కిడ్నాప్ చేసి, కొట్టి, చంపేస్తామని బెదిరించిన వాడిని అరెస్టు చేస్తే కక్షసాధింపులా కనిపించిందా? నీలాంటి నేరస్తుడికి, దోపిడీదారుడికి అరెస్టు అన్యాయంగానే కనబడుతుందన్నారు. వాస్తవంలోకి వచ్చి ఇప్పటికైనా జగన్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలన్నారు.

### రాజకీయాల్లోకి నీచ సంస్కృతిని తెచ్చిన జగన్

పాలనలో శాంతిభద్రతలను గాలికొదిలేసి, పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి, రాజకీయాల్లో నీచ సంస్కృతిని తెచ్చిన జగన్ చిలకపలుకులు పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు పాలనలో కక్షసాధింపు చర్యలు అని అంటుంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు. దళితులపై దాడులు, అరాచకాలకు పాల్పడిన వారిపై జగన్ రెడ్డికి ప్రేమ ఎక్కువే అని ఎద్దేవా చేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేసి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న జగన్‌ను అతని సైకో ముఠాని వదిలేయాలా? ప్రజలను, ప్రతిపక్షనేతను, ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలను హింసించిన విషయాలు మర్చిపోయావా జగన్ రెడ్డి? అని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని జీఓ-1ను తీసుకొచ్చింది జగన్ కాదా? నమ్ముకున్న దళిత అధికారులు సునీల్, సంజయ్, విజయ్ పాల్ వంటివాళ్లు నేడు ఇబ్బందులు పడుతున్నారంటే వారిని అడ్డుపెట్టుకుని చేసిన అరాచకాలు కారణం కాదా? అని జగన్మోహన్ రెడ్డి తీరును ఎంఎస్‌రాజు ఎండగట్టారు.

## రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించండి

### హుబ్లీ డీఆర్ఎంకు ఎమ్మెల్యే కాలవ వినతి

రాయదుర్గం, *(చైతన్యరథం)* : రాయదుర్గం రైల్వేస్టేషనులో మౌలిక సౌకర్యాలు కల్పించాలని హుబ్లీ డివిజన్ రైల్వే మేనేజరు బేలా మీనాకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం రైల్వే స్టేషన్ కొత్త భవనంలో కనీస వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని విస్తరించాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ప్రయాణికులకు 24గంటలు సమాచారం అందేలా వ్యవస్థ మెరుగు పర్చాలన్నారు. సమాచార బోర్డులో రైళ్ల రాకపోకల సమగ్ర వివరాలు పొందుపర్చాలని తెలిపారు. రైల్వే క్యాటరింగ్ ద్వారా అల్పాహారం వసతులు, రాయదుర్గం పట్టణ పరిధిలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా పశువుల నియంత్రికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కోవిడ్ సమయంలో రద్దైన తిరుపతి- కదిరిదేవరపల్లి రైలును ప్రస్తుతం గుంతకల్లు వరకే పరిమితం చేశారని దీన్ని తిరిగి రాయదుర్గం, బళ్ళారి మీదుగా పునరుద్ధరించాలని కోరారు. అలాగే హొస్పెట్ నుండి బెంగళూరు మధ్య నడుస్తున్న రైలును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం మీదుగా వెళుతున్న యశ్వంతపూర్ - టాటానగర్, మైసూరు - టాటానగర్, యశ్వంతపూర్ - జైపూర్ రైళ్లను రాయదుర్గం స్టేషన్లో ఆపాలని కోరారు. బళ్ళారి నుండి రాయదుర్గం, కళ్యాణదుర్గం మధ్య ప్రత్యేక డెమో ట్రైన్ నడపాలని విన్నవించారు. హైద్రాబాద్, సికింద్రాబాద్ నుండి మైసూరు, బెంగళూరు, మంగళూరు వరకు కొత్త రైళ్లు నడపాలని కూడా కోరారు.



## ఆడ పిల్లల భద్రతకు కూటమి భరోసా

**• చదువులతోనే మహిళలకు తగిన గౌరవం • అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి *(చైతన్యరథం)* : ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రత్నా అధ్యక్షతన మహిళలకు భద్రత, భరోసాపై మంగళవారం ప్రభుత్వ బాలికలు, మహిళలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఈ అవగాహన సదస్సు కు జిల్లా ఎస్పీ రత్నా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డిఎంహెచ్ఓ ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పీడీ వరలక్ష్మి, సర్పంచ్ మంగ్లీ బాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రతకు సత్య సాయి జిల్లా పోలీసులు చేపట్టిన మంచి కార్యక్రమాలు ఎంతో అభినందినీయమన్నారు. మహిళల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకు గా అండగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మగ, అడ పిల్లలు అనే భావన కలగకుండా ఇద్దరు సమానమే అనే విధంగా పెంచాలన్నారు. ఆడపిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా ఎస్పీ వీ రత్న మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం పోలీస్ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యవ్వనం దశలో ఉన్న విద్యార్థులు గంజాయి , మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. యువతీ యువకులు సెల్ ఫోన్ ప్రపంచంలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ,ఆస్తి లో సమాన హక్కు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావుకి మహిళలంతా రుణపడి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో యువతీ యువకులు మంచి మార్గంలో పయనించి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. నేటి యుగంలో సెల్ వాడకం వల్ల ఎక్కువ యువతీ యువకులు జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. వీటి వల్ల మనిషి జీవిత మనుగడకు ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. సైబర్ నేరాలకు గంజాయి మత్తు మద్యం వంటి వాటికి యువత దూరంగా



ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు చిన్న నాటి నుంచే అలవాటు చేసుకోవాలని కోరారు. చదువుకొనే విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని లక్ష్యంతో ఎన్నో ప్రయోసాలకు గురై చదివిస్తే వారి కన్న కలలను నిష్ప్రయోజనం కాకుండా నిజం చేయాలని కోరారు. అనంతరం అక్కడ అలరించిన కళాజాత, విద్యార్థుల కళా ప్రదర్శన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

### - మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, (చైతన్యరథం): గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉందని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయనొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే 3 సెంట్ల ఇంటి స్థలం పట్టా కోసం గ్రామాల్లో ఉన్న వీఆరో లేదా తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు ఫోటోలు మొబైల్ నెంబరు ఇచ్చి ఇంటి స్థలం పట్టాలకు అందజేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా కుటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

# వాక్ స్వాతంత్ర్యం పేరుతో ఏదైనా మాట్లాడతారా?

**- యూట్యూబర్ అల్హాబాదియాపై సుప్రీంకోర్టు మండిపాటు**

ఢిల్లీ: వాక్ స్వాతంత్ర్యం పేరుతో సామాజిక కట్టుబాట్లను గాలికొదిలేసి ఏదైనా మాట్లాడతారా అని వివాదాస్పద యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా పై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం గురించి అల్హాబాదియా ప్రశ్నించిన తీరు పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కావడంతో పాటు బెదిరింపులు వస్తుండటంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీంతో ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం అరెస్టు నుంచి అతడికి రక్షణ కల్పిస్తూనే పలు ప్రశ్నలు సంధించింది. అసలేం జరిగిందంటే... 'ఇండియాస్ గాట్ లాటెంట్ షోలో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఆర్‌లన్నింటినీ కలిపేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.



ఆ షోలో అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు అతడి మెదడులో పేరుకుపోయిన మలినాన్ని బయట పెట్టాయి. ఇవి అతడి వక్రబుద్ధిని సూచిస్తున్నాయి. అతడిని మేం ఎందుకు రక్షించాలి? వాక్ స్వాతంత్ర్యం పేరుతో సామాజిక నిబంధనలకు విరుద్ధంగా నోటికొచ్చింది మాట్లాడటానికి ఎవరికీ అనుమతి లేదు. సామాజిక విలువలంటే ఏమిటో, వాటి పరిమితులేంటో మీకు తెలుసా? సమాజానికి కొన్ని విలువలు ఉంటాయి. కచ్చితంగా వాటిని గౌరవించి తీరాల్సిందే. మీరు వాడిన పదాలు ఎంతోమంది మహిళలు, బాలికలు, తల్లిదండ్రులనే కాదు.. సమాజం సైతం సిగ్గుపడేలా చేస్తాయి. నువ్వు, నీ అనుచరులు ఆ స్థాయి దుర్మార్గానికి దిగజారారు. ఇది అసభ్యత కాకపోతే మరేంటి? మీపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను ఎందుకు కొట్టేయాలి. ఎందుకు ఎస్‌ఐఆర్‌ను కలిపేయాలి? ఇలాంటి వ్యక్తులకు కోర్టు ఎందుకు రక్షణ కల్పించాలి? పాపులారిటీ కోసం అలాంటి పదాలు మాట్లాడి.. బెదిరింపుల వరకు తెచ్చుకున్నారని తీవ్రంగా మందలించింది.

రణ్‌వీర్‌ను తీవ్రంగా మందలించిన కోర్టు.. ఆ తర్వాత కొంత ఊరట కల్పించింది. ఇక ఈ వ్యవహారంలో పోలీసులు మరో కేసు నమోదు చేయొద్దని ఆదేశాలు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు అతడిని అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచివెళ్లే ప్రయత్నాలు చేయొద్దని రణ్‌వీర్‌ను హెచ్చరించింది. అలాగే తన పాస్‌పోర్టును మహారాష్ట్రలోని రాణె పోలీసులకు అప్పగించాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎలాంటి షోలు చేయకూడదని తేల్చిచెప్పింది. ఈ వ్యవహారంలో ఎఫ్‌ఐఆర్లు నమోదైన మహారాష్ట్ర, అస్సాం పోలీసులకు సహకరించాలని రణ్‌వీర్‌ను ఆదేశించింది.

ఇటీవలే సుప్రీంకోర్టు సీజేఐ బాధ్యతల నుంచి రిటైరైన జస్టిస్ డీవై చంద్రచూడ్ కుమారుడు అభినవ్ చంద్రచూడ్.. రణ్‌వీర్ తరఫున వాదనలు వినిపించారు. నైతిక విలువల ప్రకారం తన క్లయింట్ వ్యాఖ్యలను సమర్థించనని, అయితే అతడిని హత్య చేస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయని కోర్టుకు వెల్లడించారు. ఆ సమయంలో మహారాష్ట్ర, అసోం పోలీసులను ఆశ్రయించవచ్చని కోర్టు సూచించింది. అలాగే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..అని ఈ సందర్భంగా కేంద్రాన్ని ప్రశ్నించింది. దానిపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది.

## ఐదారు నెలల్లో మహిళలకు అందుబాటులోకి క్యాన్సర్ టీకా


**- కేంద్రమంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడి**



ఛత్రపతి శంభాజీనగర్: మహిళల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న క్యాన్సర్లను ఎదుర్కొనేందుకు ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి వస్తుందని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. ఈ టీకా వేసుకొనేందుకు 9 నుంచి 16 ఏళ్ల లోపు వయసు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. ఈ టీకాపై పరిశోధనలు దాదాపు పూర్తి కావొచ్చాయని.. ట్రయల్స్ కొనసాగుతున్నా యన్నారు. మంగళవారం ఆయన ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. 30 ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారు. ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. క్యాన్సర్ చికిత్సకు వినియోగించే ఔషధాలపై కస్టమ్స్ సుంకాన్ని రద్దు చేశాం. త్వరలో అందుబాటులోకి రాబోయే ఈ టీకా రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను నియంత్రిస్తుందని కేంద్ర మంత్రి జాదవ్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఆయుష్ సౌకర్యాలుగా మార్చడంపై విలేకర్లు ప్రశ్నించగా.. ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగాలు ఉన్నాయని, ప్రజలు ఈ సౌకర్యాలను పొందొచ్చన్నారు.

## మహాకుంభ మేళాలో 55 కోట్ల మంది పవిత్ర స్నానాలు



మహాకుంభ్‌నగర్: ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని రీతిలో భక్తులు తరలి వెళ్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. గత జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్‌లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని యూపీ ప్రభుత్వం తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమనార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.

# రేపు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారం

**- అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్న కమల దళం**

**- హాజరు కానున్న 20 రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు, 50 మంది సినీతారలు, పారిశ్రామికవేత్తలు, దౌత్యవేత్తలు**



ఢిల్లీ: ఇరవై ఏడేళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి వస్తుండటంతో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున సినీ తారలు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ నెల 20న (గురువారం) సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలోని ప్రఖ్యాత రామ్‌లీలా మైదానంలో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణస్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇక, 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్రమంత్రులు, బీజేపీ అగ్రనేతలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. వీరితోపాటు పలువురు రైతులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా బాగేశ్వర్ దీరేంద్రశాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నట్లు బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి.

### నేడు ఢిల్లీ బీజేపీ శాసనసభా పక్షం భేటీ

ఈ నెల 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల పలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా. నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తెలియరాలేదు. మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు. బుధవారం బీజేపీ శాసనసభాపక్ష భేటీ జరగనుంది. అందులో కొత్త సీఎంతో పాటు కేబినెట్ మంత్రులను ఖరారు చేయనున్నారు.

# డబ్బుంది కదా అని.. పదేపదే పిటిషన్లు వేస్తారా

**- సుకేష్ చంద్రశేఖర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం**

ఢిల్లీ: డబ్బుంది కదా అని పదేపదే పిటిషన్లు దాఖలు చేస్తారా అని ఆర్థిక నేరగాడు సుఖేష్ చంద్రశేఖర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీలోని మండోలీ జైలునుంచి పంజాబ్, ఢిల్లీ మినహా ఇతర ప్రాంతాల్లోని కారాగారానికి తనను తరలించాలంటూ అతడు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.



ఆప్ నేత సత్యేందర్ జైన్, ఆ పార్టీపై చేసిన ఫిర్యాదులను ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చేందుకు తనపై నిఘా పెట్టారని సుకేష్.. న్యాయస్థానానికి తెలిపాడు. అందుకే తనను పంజాబ్, ఢిల్లీ కాకుండా ఇతర ప్రాంతాల్లోని జైలుకు తరలించాలని కోరాడు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఖర్చు చేయడానికి మీ దగ్గర చాలా డబ్బు ఉంది. అందుకే పదేపదే అవకాశాలు తీసుకుంటున్నారు. ఇదంతా చట్టాన్ని దుర్వినియోగం చేయడం కిందికే వస్తుంది. పలుమార్లు ఒకే పిటిషన్ ఎలా వేస్తారు. ఈ పిటిషన్‌ను స్వీకరించేందుకు మేం సానుకూలంగా లేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

పంజాబ్లో ప్రస్తుతం ఆప్ అధికారంలో ఉండగా.. ఢిల్లీలో ఇటీవలే అధికారాన్ని కోల్పోయింది. ఇదే విషయాన్ని సుప్రీం గుర్తుచేసింది. ఫిర్యాదు ఎదుర్కొంటున్న పార్టీ ఇప్పుడు అధికారంలో లేదు కాబట్టి.. ఆ అభ్యంతరానికి ఇప్పుడు విలువ లేదని చెప్పింది. సుకేష్‌ను అతడి ఇంటికి దగ్గర్లోని కర్ణాటకకు చెందిన ఏదైనా జైలుకు తరలించాలని అతడి తరపు న్యాయవాది వాదించగా.. కోర్టు అంగీకరించలేదు.

సుకేష్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అదితి సింగ్‌కు ఫోన్లు చేసి లా సెక్రటరీ అనూప్ కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకుపైగా వసూలు చేశాడు. ఈ కేసులో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే బాలీవుడ్ నటి జాక్వెలిన్‌తో సుకేష్ సన్నిహితంగా ఉన్న ఫొటోలు బయటకు వచ్చాయి. ఆమె తన ప్రియురాలని సుఖేష్ పేర్కొన్నాడు. మరోవైపు సుకేష్ చంద్రశేఖర్ తన జీవితాన్ని నరకప్రాయం చేశాడని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వాపోయింది. అతడు తన జీవితంతో ఆడుకొని కెరీర్‌ను నాశనం చేశాడని న్యాయస్థానం ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. ఇంత జరిగినా సుకేష్ మాత్రం జైలు నుంచే జాక్వెలిన్‌కు ప్రేమ లేఖలు రాస్తున్నాడు.

# మస్క్.. డోజ్ ఉద్యోగి కాదు



అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అనేక శాఖల్లో ఉద్యోగాలకు కోత పెడుతున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం తాత్కాలికంగా ఏర్పాటైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీలో ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషిస్తున్నారు. దీనిపై అమెరికా అధ్యక్ష కార్యాలయం మరోసారి క్లారిటీ ఇచ్చింది. డోజ్‌లో మస్క్ ఉద్యోగి కాదని పేర్కొంది. "ఎలాన్ మస్క్ యూఎస్ డోజ్ సర్వీస్ ఉద్యోగి కాదు. వైట్ హౌస్‌లో ఇతర సీనియర్ సలహాదారుల మాదిరిగానే స్వతహాగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకునే అధికారం మస్క్‌కు లేదు" అని కోర్టు ఫైలింగ్‌లో వైట్‌హౌస్ వ్యవహారాల డైరెక్టర్ జోషువా ఫిషర్ పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ న్యూ మెక్సికో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసుకు సంబంధించి వైట్ హౌస్ ఈ వివరణ ఇచ్చింది. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏర్పాటైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖకు ఎలాన్ మస్క్‌ను సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా డోజ్ పని చేస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈక్రమంలోనే వివిధ శాఖల్లో వేలాది ఉద్యోగులను తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. దీంతో ట్రంప్ యంత్రాంగాన్ని ఎలాన్ మస్క్ వెనకుండి నడిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ నేపథ్యంలో డోజ్‌కు సంబంధించి అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్‌తో సంప్రదింపులు చేసిన తర్వాతే ఉద్యోగుల తొలగింపు, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు. డోజ్ పనితీరును ఇటీవల ప్రశంసించిన ట్రంప్.. దావాలను పట్టించుకోకుండా దీనిని ముందుకు తీసుకెళ్లాలని ఎలాన్ మస్కు సూచించడం గమనార్హం.

# 'మళ్లి వస్తా.. ప్రతీకారం తీర్చుకుంటా'



బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేశారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్ ద్వారా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. తాను బంగ్లాకు తిరిగి వస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. 'అవామీ లీగ్ పార్టీ నాయకులు ఓపికగా.. ఐక్యంగా ఉండాలి. నేను నా దేశానికి తిరిగి వస్తా. పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయం చేస్తా. జులై-ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పుల కారణంగా చనిపోలేదు. ఇప్పుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు రుజువవుతాయి. విద్యార్థులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు.

దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దు చేసి దేశాన్ని నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై, అధికారులపై దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనం. ప్రణాళికతోనే నా తండ్రి నివాసాన్ని నాశనం చేశారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా.. అల్లర్లు ఆగలేదు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి, ప్రజల భద్రత ప్రమాదంలో ఉంది. ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచెందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు.

# జెలెన్ స్కీతో చర్చలకు పుతిన్ ఓకే



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో చర్చలు జరిపేందుకు పుతిన్ ఓకే చెప్పారు. అవసరమనుకుంటే వీరిమధ్య చర్చలు ఉంటాయని క్రెమ్లిన్ వెల్లడించింది. అదే సమయంలో అధ్యక్షుడిగా జెలెన్ స్కీ చట్టబద్ధతను ప్రశ్నించింది. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు మంగళవారం సౌదీ అరేబియా వేదికగా కీలక సంప్రదింపులు మొదలైన సంగతి తెలిసిందే. అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో తాజా స్పందన వచ్చింది.

అయితే ఉక్రెయిన్ ప్రతినిధులకు మాత్రం చర్చల్లో చోటుదక్కలేదు. "మేము లేకుండా మా గురించి జరిగిన ఒప్పందాలను గుర్తించం" అని జెలెన్ స్కీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. ఈ శాంతి చర్చల్లో ట్రంప్- పుతిన్ నేరుగా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అయితే అది ఎప్పుడని మాత్రం తెలియరాలేదు. మరోపక్క పశ్చిమాసియా పర్యటనలో భాగంగా ఇప్పటికే యూఏఈ చేరుకొన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా శాంతి చర్చల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే, మాస్కో విషయంలో ట్రంప్ చూపుతోన్న సానుకూల వైఖరిపట్ల ఐరోపా, నాటో మిత్రపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ఉక్రెయిన్‌తో తక్షణమే చర్చలు మొదలు పెట్టేందుకు పుతిన్ అంగీకరించారని ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. నాటోలో ఉక్రెయిన్‌కు సభ్యత్వం ప్రాక్టికల్‌గా సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో యూరోపియన్ యూనియన్ సొంత సైన్యాన్ని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్టు జెలెన్ స్కీ ఇటీవల అన్నారు. ఉక్రెయిన్‌కు సాయం విషయంలో అమెరికా తన వైఖరిని మార్చుకున్న వేళ.. ఐరోపా సమాఖ్య అంతర్మథనం చేస్తోంది. ఉక్రెయిన్‌ను ఒంటరిని చేయడం సరికాదని భావిస్తున్న పలు ఈయూ దేశాలు.. కీవ్‌కు సైనిక సాయం అందించాలనే అభిప్రాయంపై సమాలోచనలు జరుపుతున్నాయి.

# భారత అక్రమ వలసదారులను కోస్టారికాకు తరలిస్తున్న అమెరికా



అమెరికా నుంచి తరలిస్తున్న మధ్య ఆసియా, భారత్ అక్రమ వలసదారులను తమ దేశంలోకి తీసుకొంటున్నట్టు కోస్టారికా సోమవారం ప్రకటించింది. దీనిపై ఆ దేశాధ్యక్ష కార్యాలయం స్పందిస్తూ.. "200 మంది వలసదారులతో విమానం బుధవారం మా దేశానికి చేరుతుంది. వీరంతా మధ్య ఆసియా, భారత్‌కు చెందినవారు" అని పేర్కొంది. వీరందరినీ కమర్షియల్ ఫ్లైట్‌లో అక్కడికి తరలిస్తున్నారు. పనామా సమీపంలో ఏర్పాటుచేసిన వలసదారుల తాత్కాలిక శిబిరానికి వీరిని తరలించనున్నారు. ఈ ప్రక్రియ మొత్తానికి అమెరికానే సొమ్ములు చెల్లిస్తుంది. దీనిని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంస్థ పర్యవేక్షించనుందని కార్యాలయం తెలిపింది. అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల కాలంలో లాటిన్ అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇలాంటి ఒప్పందాలనే గ్వాటమాల, పనామా దేశాలు కూడా చేసుకొన్నాయి. ఇప్పటికే పనామా తొలి బ్యాచ్ కింద 119మంది చైనా, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ వలసదారులను తీసుకొంది. ఇక గ్వాటమాలకు మాత్రం ఇంకా అమెరికా నుంచి వలసదారులను తరలించలేదు.

అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్న క్రమంలో ఆ దేశంనుంచి 112 మంది భారతీయులు సైనిక విమానంలో ఆదివారం రాత్రి 10 గంటలకు అమృత్‌సర్ చేరుకున్నారు. ఇలా ఇప్పటికే రెండు విమానాలు అమెరికా నుంచి వచ్చాయి. ఇది మూడోది. తాజాగా వచ్చినవారిలో 44మంది హరియాణావారు కాగా 33మంది గుజరాత్‌వారు. 31మంది పంజాబ్‌కు చెందినవారున్నారు. మిగిలినవారు యూపీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వాస్తవ్యులు. వెనక్కివచ్చిన వారి వివరాలను అధికారులు పరిశీలించిన తర్వాత వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేశారు. శనివారం రాత్రి అమృత్‌సర్‌కు చేరిన రెండో విమానంలో మరో 116మంది వచ్చారు.

## సూడాన్‌లో మారణహోమం..

# మూడు రోజుల్లో 200మంది మృతి



ఆఫ్రికా దేశమైన సూడాన్‌లో పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు దారుణానికి పాల్పడ్డాయి. వైట్ నైల్ రాష్ట్రంలో మారణహోమం సృష్టిస్తున్నాయి. ఈనెల 15 నుంచి వారు చేస్తున్న దాడుల్లో 200 మందికిపైగా ప్రజలు మృతిచెందినట్లు 'ఎమర్జెన్సీ లాయర్స్' బృందం పేర్కొంది. మృతుల్లో ఎక్కువమంది మహిళలు, చిన్నారులున్నట్లు వెల్లడించింది. రక్తపాతం ఇంకా కొనసాగుతోందని తెలిపింది. వైట్ నైల్ రాష్ట్రంలోని భద్రతాబలగాలు లేని అల్-కదారిస్, అల్-ఖేల్వాత్ గ్రామాలలోని పలు ప్రాంతాలను ఎంచుకొని అక్కడి ప్రజలపై ఆర్ఎస్ఎఫ్ బలగాలు దాడి చేసినట్టు లాయర్లు పేర్కొన్నారు.

మహిళలను, బాలికలను కిడ్నాప్ చేయడం, ఆస్తులను దోచుకోవడం వంటి అకృత్యాలకు పాల్పడ్డారని తెలిపారు. అంతేకాకుండా నైలు నది దాటి పారిపోవడానికి ప్రయత్నించిన అనేకమంది ప్రజలను వెంటాడి మరీ కాల్చి చంపారని.. మిగిలిన వారు నదిలో మునిగి ప్రాణాలు విడిచారన్నారు. 2023 ఏప్రిల్లో సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దెల్ ఫత్తా అల్-బుర్హాన్ అతడి మాజీ డిప్యూటీ, ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొనడంతో ఇరువర్గాల మధ్య దాడులు ప్రారంభమయ్యాయి. సూడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య జరిగిన దాడులవల్ల 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 16,650 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. కోటిమందికి పైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్టు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

# మొదలైన అమెరికా-రష్యా చర్చలు



అమెరికా-రష్యా దేశాలు ఏళ్ల తర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధ ముగింపు కోసం అధికారికంగా చర్చలు మొదలుపెట్టాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని దిర్షియా ప్యాలెస్ వీటికి వేదికైంది. చర్చల్లో అమెరికా-రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లవ్రోవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధానికి ఎలా ముగింపు పలకాలన్న అంశం వీరి మధ్య ప్రధానంగా చర్చకు వచ్చింది. అమెరికా పశ్చిమాసియా దూత స్టీవ్ విటాకాఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్జ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మరోపక్క రష్యా తరపున క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉస్కోవ్ కూడా హాజరయ్యారు. సౌదీ అరేబియా మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్, జాతీయ భద్రతా సలహాదారు ముసాద్ బిన్ మహమ్మద్ అల్ అబియన్ ఈ చర్చల్లో భాగం కావడం విశేషం. 2022 జెనీవాలో మీటింగ్ తర్వాత ఇరు దేశాల దౌత్యవేత్తలు భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ సమావేశంపై అమెరికా స్పందిస్తూ.. ఇది చర్చల ప్రారంభం కాదని.. యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా ఉందో లేదో తెలుసుకోవడానికని పేర్కొన్నారు. ఇక మాస్కో ప్రతినిధి మాట్లాడుతూ తాము అమెరికాతో సంబంధాలను సాధారణం చేసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.




# డబ్ల్యూపీఎల్ 2025.. స్మృతి మంధాన ఆల్‌టైమ్ రికార్డ్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) చరిత్రలోనే రెండు సార్లు 80 ప్లస్ స్కోర్ చేసిన బ్యాటర్‌గా నిలిచింది. 2022లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమవ్వగా.. ఇప్పటి వరకు 10 సార్లు మాత్రమే 80కి పైగా వ్యక్తిగత స్కోర్లు నమోదు అయ్యాయి. ఇందులో స్మృతి మంధాన మాత్రమే రెండు సార్లు 80 ప్లస్ రన్స్ చేసింది. మరే ప్లేయర్ కూడా ఇప్పటి వరకు రెండుసార్లు 80 ప్లస్ స్కోర్స్ చేయలేదు.

డబ్ల్యూపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన(47 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 81) విధ్వంసకర హాఫ్ సెంచరీతో ఈ ఫీట్ సాధించింది. గత సీజన్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన 50 బంతుల్లో 80 పరుగులు చేసింది. ఢిల్లీతో చేసిన 81 పరుగులే ఈ లీగ్‌లో మంధానకు అత్యధిక వ్యక్తిగత స్కోర్.

డబ్ల్యూపీఎల్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత పరుగుల రికార్డ్ సోఫీ డివైన్ పేరిట ఉంది. డబ్ల్యూపీఎల్ 2023 సీజన్‌లో ఆమె 36 బంతుల్లో 99 పరుగులు చేసింది. ఆ తర్వాత అలీసా హీలీ(96 నాటౌట్), హర్మన్ ప్రీత్ కౌర్(95 నాటౌట్), తహిలా మెక్‌గ్రాత్(90 నాటౌట్), దీప్తి శర్మ(88 నాటౌట్), బెత్ మూనీ(85 నాటౌట్), షెఫాలీ వర్మ(84), స్మృతి మాంధా(81), నాట్ సివర్ బ్రంట్(80 నాటౌట్), స్మృతి మంధాన(80) కొనసాగుతున్నారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 19.3 ఓవర్లలో 141 పరుగులకే కుప్పకూలింది. జెమీమా రోడ్రిగ్స్(22 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆర్‌సీబీ బౌలర్లలో రేణుక సింగ్(3/23), జార్జియా వేర్హమ్(3/25) మూడేసి వికెట్లు తీయగా.. కిమ్ గార్త్, ఎక్తా బిష్త్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఆర్‌సీబీ.. 16.2 ఓవర్లలో 2 వికెట్లకు 146 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ స్మృతి మంధాన(47 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 81) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. మరో ఓపెనర్ డానీ వ్యాట్-హాడ్జ్(33 బంతుల్లో 7 ఫోర్లతో 42) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. విజయం ముంగిట ఓపెనర్లు ఔటవ్వగా..ఎల్లిస్ పెర్రీ( 7 నాటౌట్), రిచా ఘోష్( 11 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశారు. రిచా ఘోష్ భారీ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించడం విశేషం.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025..

# భారత్ జెండా వివాదంపై బీసీసీఐ ఫైర్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు చోటు చేసుకున్న జెండా వివాదంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పందించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తీరును తప్పుబట్టింది. మిగతా జట్ల తరహాలోనే భారత జెండాను కూడా ఎగరవేయాలని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా డిమాండ్ చేశారు.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్ ఈ మెగా టోర్నీ ప్రారంభానికి ముందు వివాదంలో చిక్కుకుంది. ఈ టోర్నీలో పాల్గొంటున్న దేశాల జెండాలను కరాచీ స్టేడియంతో పాటు లాహోర్‌లోని గడాఫీ స్టేడియం పైకప్పుపై ఎగరవేసిన పీసీబీ.. భారత త్రివర్ణ పతకాన్ని మాత్రం విస్మరించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో భారత అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పీసీబీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్ తన నీచ బుద్దిని బయటపెట్టుకుందని మండిపడ్డారు.

పాక్‌లో పర్యటించనప్పుడు జెండా ఎందుకు?

ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోవడంతోనే పీసీబీ జెండాను ఎగరవేయలేదని ఆ దేశ నెటిజన్లు, జర్నలిస్ట్‌లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పీసీబీ కూడా స్పందించింది. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు భారత్ రావట్లేదు. కరాచీ, రావల్పిండి, లాహోర్ స్టేడియాల్లో మ్యాచ్‌లు ఆడుతున్న జట్ల జెండాలను మాత్రమే ఎగరవేశాం.

భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. బంగ్లాదేశ్ కూడా ఇంకా పాకిస్థాన్‌కు రాలేదు. ఆ జట్టు తమ తొలి మ్యాచ్‌ను భారత్‌తో ఆడనుంది. కాబట్టి భారత్, బంగ్లాదేశ్ జెండాలను ఇంకా ఎగరవేయలేదు. పాకిస్థాన్‌కు వచ్చిన మిగతా జట్ల జాతీయ పతకాలను మాత్రమే ఎగరవేసాం. ఈ జెండాల గురించి పీసీబీ అధికారికంగా స్పందించాల్సిన అవసరం లేదు.'అని ఆ బోర్డు వర్గాలు మీడియాకు తెలిపాయి.

**జెండా పెట్టాల్సిందే..**

ఈ వ్యవహారంపై తాజాగా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడిన రాజీవ్ శుక్లా.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీరును తప్పుబట్టారు. 'ముందుగా అక్కడ భారత జెండా ఉందో లేదో నిర్ధారించుకోవాలి. ఒకవేళ లేకుంటే మాత్రం భారత జెండా పెట్టాల్సిందే. ఈ టోర్నీలో పాల్గొనే అన్ని జట్ల జాతీయ పతకాలను ఎగరవేయాలి.'అని రాజీవ్ శుక్లా తెలిపారు.

ఆటగాళ్ల భద్రతను కారణంగా చూపిస్తూ పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. దాంతో ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేలా పీసీబీని ఐసీసీ ఒప్పించింది. ఇందుకుగాను బీసీసీఐ-పీసీబీల మధ్య ఓ ఒప్పందం జరిగింది. భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లోనూ తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని పీసీబీ కోరగా.. అందుకు బీసీసీఐ అంగీకరించింది. అంతేకాకుండా నష్టపరిహారంగా పీసీబీకి ఐసీసీ.. ఓ మెగా టోర్నీని కూడా కేటాయించింది. టోర్నీ నిర్వహణ బడ్జెట్ కూడా పెంచింది. దాంతో భారత్ మ్యాచ్‌లను దుబాయ్ వేదికగా నిర్వహించేందుకు పీసీబీ ఒప్పుకుంది. బుధవారమే ఈ టోర్నీకి తెరలేవనుంది.

# నేటి నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ

- ఆరంభ పోరులో పాక్ కివీస్ ఢీ




కరాచీ: దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఓ ప్రధాన టోర్నమెంట్ జరుగుతుండడంతో పాకిస్థాన్‌లో ఎటు చూసినా క్రికెట్ సందడి కనిపిస్తోంది. 1996 వన్డే వరల్డ్‌కప్ తర్వాత భద్రతా కారణాల రీత్యా ఇక్కడ ఎలాంటి ఐసీసీ టోర్నీలు జరుగలేదు. మళ్లీ ఇన్నాళ్లకు ఈనెల 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం కరాచీ, లాహోర్, రావల్పిండిలోని స్టేడియాలను ఆధునీకరించారు. ఇక ఎప్పుడెప్పుడా అని పాక్ క్రికెట్ అభిమానులు టోర్నీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుండగా, బుధవారం ఆరంభ పోరులో పాక్-కివీస్ కరాచీలో తలపడనున్నాయి. అయితే టీమిండియా పాక్‌కు రాకపోవడంతో అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. తమ దేశంలో భారత జట్టును కూడా ఇష్టపడతారని, అలాగే విరాట్‌కు పెద్ద ఎత్తున ఫ్యాన్స్ ఉన్నారంటూ స్థానిక దుకాణం యజమాని మొయిజ్ తెలిపాడు.

అందుకే తమ దుకాణంలో పాక్‌తో పాటు భారత జెర్సీలు కూడా అమ్ముడుపోతాయని, గత మూడు రోజుల్లో ఈ రెండింటిని 5000 వరకు అమ్మినట్టు తెలిపాడు. ఇతర మ్యాచ్‌ల సమయాల్లోనూ కోహ్లీ ఫొటోలను ప్రదర్శించేందుకు, అతడి పేరున్న షర్ట్‌లను వేసుకునేందుకు ఇష్టపడతారన్నాడు. మరోవైపు టోర్నీ సందర్భంగా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

ఐపీఎల్ 2025..

# రెండు గ్రూప్‌లు.. 74 మ్యాచ్‌లు

ఐపీఎల్ 2025 సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ గత శనివారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం 10 జట్లు మొత్తం 74 మ్యాచ్‌లు ఆడనున్నాయి. అయితే ఇందులో కొన్ని జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు ఉంటే.. మరికొన్ని జట్ల మధ్య మాత్రం ఒక్కో మ్యాచే ఉంది. ఇది అభిమానులను అయోమయానికి గురి చేస్తోంది. అసలు ఇలా షెడ్యూల్ రూపొందించడానికి గల కారణాన్ని తెలుసుకుందాం.

ఐపీఎల్‌ను బీసీసీఐ రౌండ్ రాబిన్ పద్దతిలో నిర్వహిస్తోంది. గతంలో 8 జట్లు తమ ప్రత్యర్థులతో రెండేసి మ్యాచ్‌లు ఆడేవి. ఇలా ప్రతీ జట్టు లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడేది. ఐపీఎల్ 2022 సీజన్‌లో కొత్తగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ జెయింట్స్ వచ్చి చేరడంతో టీమ్స్ సంఖ్య 10కి పెరిగింది. రౌండ్ రాబిన్ పద్దతి ప్రకారం 10 జట్లు తమ ప్రత్యర్థితో రెండు సార్లు ఆడితే... అప్పుడు ఒక్కో జట్టు 18 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఒక్కో మ్యాచ్ ఆడితే 9 మ్యాచ్‌లే అవుతాయి.

**10 జట్లు రెండు గ్రూప్స్‌గా..?**

18 మ్యాచ్‌లు నిర్వహిస్తే టోర్నీని మరింత పొడిగించాల్సి ఉంటుంది. ఆటగాళ్లపై పనిభారం పడుతోంది. 9 మ్యాచ్‌లు ఆడితే టోర్నీ మరింత చిన్నవుతోంది. ఈ క్రమంలోనే బీసీసీఐ 14మ్యాచ్‌లనే నిర్వహిస్తోంది. ఇందుకోసం 10జట్లను సీడింగ్ ర్యాంక్స్‌తో రెండు గ్రూప్‌లుగా విభజించింది. ఆయా జట్లు గెలిచిన టైటిళ్ల సంఖ్య, ఫైనల్, ప్లే ఆఫ్ చేరిన సంఖ్య ఆధారంగా 1-10 సీడింగ్ ర్యాంక్స్ కేటాయించింది. ఈ ర్యాంకులతో రెండు గ్రూప్స్‌గా విభజించింది.

సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ ఐదు సార్లు టైటిల్ గెలవగా.. ముంబై కంటే సీఎస్‌కే ఎక్కువ ఫైనల్స్ ఆడింది. దాంతో జట్టు నెంబర్ వన్ సీడింగ్ ర్యాంక్‌తో గ్రూప్-1లో ఉంది. రెండో ర్యాంక్‌తో ముంబై ఇండియన్స్ గ్రూప్-2, మూడు టైటిళ్లు గెలిచిన మూడో ర్యాంక్‌తో కేకేఆర్ గ్రూప్-1లోకి రాగా.. ఒక్క టైటిల్‌తో పాటు మిగతా జట్ల కంటే ఫైనల్స్ ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్-2లోకి వెళ్లింది. ఇలా 10 జట్లను ర్యాంకుల ఆధారంగా రెండు గ్రూప్‌లుగా విభజించారు.

| గ్రూప్-1 | గ్రూప్-2 |
|---|---|
| సీఎస్‌కే | ముంబై ఇండియన్స్ |
| కేకేఆర్ | సన్‌రైజర్స్ హైదరాబాద్ |
| రాజస్థాన్ రాయల్స్ | గుజరాత్ టైటాన్స్ |
| ఆర్‌సీబీ | ఢిల్లీ క్యాపిటల్స్ |
| పంజాబ్ కింగ్స్ | లక్నో సూపర్ జెయింట్స్ |

**14 మ్యాచ్‌లు ఎలా అంటే..?**

ఒకే గ్రూప్స్‌లో ఉన్న జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రత్యర్థి గ్రూప్‌లో తమతో సరిసమానంగా ఉన్న టీమ్‌తో రెండు సార్లు మిగతా జట్లతో ఒక్కోసారి తలపడుతాయి. తమ గ్రూప్‌లోని ఇతర జట్లతో రెండేసి మ్యాచ్‌లు అంటే మొత్తం 8 మ్యాచ్‌లు.. ప్రత్యర్థి గ్రూప్‌లోని నాలుగు జట్లతో ఒకే ఒక్క మ్యాచ్ అంటే 4 మ్యాచ్‌లు.. సమానంగా ఉన్న టీమ్‌తో రెండు మ్యాచ్‌లు మొత్తం 14 మ్యాచ్‌లు ఆడనున్నాయి.

**ఆర్‌సీబీ - ముంబై మధ్య ఒకే ఒక్క మ్యాచ్..**

ఆర్‌సీబీ, ముంబై ఇండియన్స్ వేర్వేరు గ్రూప్స్‌తో ఉండటంతోనే ఇరు జట్ల మధ్య ఒకే ఒక్క మ్యాచ్ జరగనుంది. ముంబై ఇండియన్స్, సీఎస్‌కే వేర్వేరు గ్రూప్స్‌లో ఉన్నా.. సేమ్ ర్యాంక్‌తో ఉండటంతో రెండేసి సార్లు తలపడనున్నాయి.






# అనుకున్న టైంకే.. వీరమల్లు

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హరిహర వీరమల్లు'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఎలాంటి అంచనాలున్నాయో అందరికీ తెలిసిందే. సినిమాను దర్శకుడు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తుండగా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మిస్తున్నారు. అయితే, ఈ సినిమా రిలీజ్ డేట్‌ని మేకర్స్ ఇప్పటికే లాక్ చేశారు. కానీ, ఈ మూవీ అనుకున్న రిలీజ్ డేట్‌కు విడుదలవుతుందో లేదో, రిలీజ్ మరోసారి వాయిదా పడే ఛాన్స్ ఉందనే టాక్ వైరలైంది. అయితే, ఈ సందేహాలకు నిర్మాత ఏఎం రత్నం చెక్ పెట్టారు. ఎట్టిపరిస్థితుల్లో అనుకున్న డేట్‌కే రిలీజ్ చేయబోతున్నట్టు వెల్లడించారు. మెజారిటీ వర్క్స్ అయిపోయాయని.. బ్యాలెన్స్ వర్క్ కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయడం ఖాయమని మరోసారి కన్ఫర్మ్ చేశారు. ఇక ఏఎం రత్నం లేటెస్ట్ కామెంట్స్‌తో మూవీపై నెలకొన్న సందేహాలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలోని సెకండ్ సింగిల్ సాంగ్‌ను ఫిబ్రవరి 24న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది.



# ఏదో సరదాకన్నా..

తమిళ నటుడు కమ్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ నటించిన లేటెస్ట్ మూవీ 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' చిత్ర తెలుగు ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ నిర్మాత ఎస్‌కెఎన్ చేసిన కామెంట్స్ వివాదాస్పదమయ్యాయి. తెలుగు అమ్మాయిలతో పని చేస్తే ఫలితం ఎలా ఉంటుందో తమకు తెలిసొచ్చిందని.. ఆయన ఈ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్ చేశారు. దీంతో కామెంట్స్‌పై సోషల్ మీడియాలో తెగ ట్రోలింగ్ జరుగుతోంది. ఎస్‌కెఎన్ ఇకపై



తెలుగు అమ్మాయిలతో పనిచేయబోడని.. ఆయన వర్క్ చేసిన తెలుగమ్మాయి వైష్ణవి చైతన్యపై నేరుగా ఆయన కామెంట్స్ చేశారంటూ వార్తలు వైరలయ్యాయి. ఈ వైరల్‌పై ఎస్‌కెఎన్ తాజాగా క్లారిటీ ఇచ్చారు.

తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలను పరిచయం చేసిన అతి తక్కువమంది నిర్మాతల్లో తానొకడినని, తాను పరిచయం చేసిన హీరోయిన్ల పేర్లను ప్రస్తావించారు. అంతేగాక, తదుపరి చిత్రాల హీరోయిన్లు కూడా తెలుగు వారేనని.. కేవలం హీరోయిన్లే కాకుండా ఇతర క్రాఫ్టలలోనూ తెలుగు అమ్మాయిలకు తాను ప్రాధాన్యత ఇస్తానంటూ క్లారిటీ ఇచ్చారు. తాను సరదా కోసం చేసిన కామెంట్స్‌పై వివాదాలకు తావివ్వద్దని కోరారు.

# లోడెడ్ యాక్షన్‌తో సుక్కూ..



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, జాన్వీ కపూర్ జోడీగా దర్శకుడు బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో ఓ భారీ చిత్రం రూపుదిద్దుకుంటుంది. రామ్‌చరణ్ కెరీర్‌లో 16వ చిత్రంకాగా.. గేమ్ ఛేంజర్‌లాంటి సినిమా ఉన్నప్పటికీ దీనిపై భారీ హైప్ నెలకొంది. అయితే ఈ చిత్రం తర్వాత చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబోలో 17వ సినిమా ఉన్న సంగతి తెలిసిందే.

దీనిపైనా భారీ అంచనాలే ఉన్నాయి. తాజా న్యూస్ ఏంటంటే.. పక్కా యాక్షన్ ప్యాకెడ్ జానర్లో ఈ ప్రాజెక్టుని సుక్కు డిజైన్ చేస్తున్నట్టు చెబుతున్నారు. అలాగే సినిమాలో మరో సర్ప్రైజింగ్ ఎలిమెంట్‌గా చరణ్ డ్యూయల్ రోల్‌లో కనిపిస్తాడని టాక్. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందనేది చూడాలి. ఈ చిత్రానికీ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనుండగా.. రంగస్థలం నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నారు.

# దేవరకొండ ఫ్యాన్స్‌కు ఫీస్ట్



విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "కింగ్డమ్".

రీసెంట్‌గా వచ్చిన టీజర్‌తో భారీ రెస్పాన్స్ అందుకున్న సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగిపోతున్నాయి. సినిమా షూటింగ్ సెట్స్ దగ్గర లేటెస్ట్‌గా విజయ్ అభిమానులు సందడి చేయడం ఇపుడు వైరల్‌గా మారింది. సినిమా సెట్స్ దగ్గరకి విజయ్ ఫ్యాన్స్ వెళ్లగా వారికి దర్శకుడు, హీరో ఇచ్చిన వెల్కమ్‌తో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనితో వీడియో విజువల్స్ వైరల్‌గా మారాయి. షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా అనిరుథ్ క్రేజీ మ్యూజిక్ సిద్ధం చేశాడట. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ ప్రాజెక్టును పాన్ ఇండియా లెవెల్లో నిర్మిస్తున్నారట.

# నిశ్శబ్దంగా శబ్దం!

టాలీవుడ్‌లో థ్రిల్లర్ చిత్రాలకు ప్రేక్షకులెప్పుడూ మంచి రెస్పాన్స్ అందిస్తారు. ఈ కోవలోనే వచ్చిన 'వైశాలి' చిత్రాన్ని ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిపారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి హీరోగా నటించగా అరివళగన్ వెంకటాచలమ్ డైరెక్ట్ చేశారు. దీంతో ఇప్పుడు మరోసారి ఈ కాంబోలో 'శబ్దం' అనే మరో థ్రిల్లర్ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫస్ట్ లుక్ పోస్టర్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేసిన సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ట్రైలర్ కట్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేలా ఉండనుందని, ఫిబ్రవరి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. దీంతో 'వైశాలి' తరహా వైబ్స్‌ని ఇది క్రియేట్ చేస్తుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. 'శబ్దం' సినిమాను ఫిబ్రవరి 28 నుంచి వరల్డ్‌వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.




# 'సిటాడెల్'కు ఐకానిక్ గోల్డ్



సమంత- వరుణ్ ధావన్ కీలక పాత్రల్లో నటించిన 'సిటడెల్ హనీ బన్నీ' వెబ్ సిరీస్‌కు అవార్డు లభించింది. ఐకానిక్ గోల్డ్ అవార్డ్స్ ఉత్తమ వెబ్ సిరీస్‌గా నిలిచింది. అవార్డును అందుకున్న సందర్భంగా దర్శకుల్లో ఒకరైన డీకే సంతోషం వ్యక్తం చేశారు. సినిమా, వెబ్ సిరీస్ తీయడం వెనుక చాలామంది కృషి ఉందని, అవార్డుల రూపంలో మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు అన్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా సమంత, వరుణ్ నటన, యాక్షన్ సన్నివేశాలు సిరీస్‌కు హైలైట్‌గా నిలిచాయి. 'ఫ్యామిలీమ్యాన్', 'ఫర్జీ' వంటి విజయవంతమైన సిరీస్‌లతో అలరించిన దర్శక ద్వయం తెరకెక్కించిన ఈ స్పై థ్రిల్లర్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులో ఉంది.

# ఆల్రెడీ భీమ్స్ ఇచ్చేశాడట..?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా భారీ చిత్రం "విశ్వంభర" సిద్ధమవుతోంది. చిరునుంచి వస్తున్న స్ట్రైట్ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ ప్రాజెక్టు తర్వాత దర్శకుడు అనీల్ రావిపూడితో చిరు ఓ ఎంటర్టైనర్ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై ఓ క్రేజీ న్యూస్ బయటికొచ్చింది.



రీసెంట్‌గానే సినిమా మ్యూజిక్ పరంగా కూడా అనీల్ చాలా జాగ్రత్తలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. అలాగే ఈ సినిమాకీ 'సంక్రాంతికి వస్తున్నాం' సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియోనే వర్క్ చేస్తున్న సంగతి తెలిసిందే.

అయితే మెగాస్టార్ సినిమా కోసం ఆల్రెడీ భీమ్స్ నాలుగు సాంగ్స్ ఇచ్చేశాడట. ఇది ఊహించని విషయమని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని అనీల్ అతి త్వరలోనే స్టార్ట్ చేయనుండగా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.